నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
29 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# మహీధర్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇస్తా..

## ఎన్నికలంటేనే నాన్‌లోకల్ కిట్టిపార్టీలొస్తున్నాయి
## చంద్రబాబు పార్టీలతో జత కడితే మీ బిడ్డ ప్రజలతోనే..
## కందుకూరు అభివృద్ధిపై ఊసెత్తని జగన్‌మోహన్‌రెడ్డి
## కేవలం రాజకీయ ప్రమోషన్‌తో ముగిసిన సభ



కందుకూరు, మేజర్‌న్యూస్: చంద్రబాబు అబద్దాలు, మోసాల ఫ్యాక్టరీ అయితే మనం ఇంటింటికి అభివృద్ధి, మంచి చేసి చూపిస్తున్న పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ అని మరో రెండు వారాల్లో కురక్షేత్ర సంగ్రామం జరనున్న తరుణంలో చంద్రబాబు పార్టీలతో జత కడితే మీ బిడ్డ ప్రజలకు మంచి చేయాలని ప్రజలతో పొత్తుపెట్టుకొని ధైర్యంగా మీ ఆశీస్సుల కోసం వచ్చానని ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కందుకూరులోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో బహిరంగ సభలో మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని ఈ ఎన్నికలు కేవలం ఎంపిలు, ఎమ్మెల్యేలను ఎన్నుకునే ఎన్నికలు కావు ఈ ఎన్నికలకు వచ్చే ఐదేళ్లలో ప్రతి ఇంటి అభివృద్ధిని నిర్ణయించేవని ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలు అన్ని కొనసాగింపే జరుగుతుందని పొరపాటున చంద్రబాబు కు ఓటు వేస్తే పథకాలకు ముగింపు, మళ్లీ మోసపోవడ మని ప్రతి ఒక్కరు జ్ఞాపకంలో పెట్టుకోవాలన్నారు. సాధ్యం కాని హామీలిస్తూ మోసం చేసేందుకు వస్తున్నారని చంద్రబాబును నమ్మడం అంటే పులి నోట్లో తలకాయ పెట్టడమే అని విమర్శించారు.

### చెరువుల్లో కప్పలు చేరినట్లు వలసలు

ఎన్నికలు వస్తున్నాయని మన రాష్ట్రానికి వచ్చిన పొత్తుల నాయకులను మిగతా 3లో

# మమ్మల్ని గెలిపించండి

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి
## టిడిపి పాలనలోనే న్యాయవాదులకు సమన్యాయం
## ఆత్మీయ సమావేశంలో దామచర్ల, మాగుంట





ఒంగోలు, మేజర్‌న్యూస్ : న్యాయవాదులు టిడిపి గెలుపుకు సహకరించాలని, అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయవాదల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం నగరంలోని అష్టానా ఫంక్షన్ హాల్ న్యాయవాదులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ టిడిపి అభ్యర్థుల గెలుపునకు అండగా నిలవాలన్నారు. టిడిపి పాలనలోనే న్యాయవాదులకు సమన్యాయం జరగుతుందన్నారు. అనంతరం దామచర్ల, మాగుంటను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి జిల్లా అధికార ప్రతినిధి, న్యాయవాది బొద్దులూరి ఆంజనేయులు, జనసేన నాయకులు సాయిబాబా, న్యాయవాదులు పాల్గొన్నారు.


# అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ పునుగుపాటి జయమ్మ గారు
Ex.Vice MPP
W/O సత్యరామానాయుడు (లేట్) Ex.VRO Ex.B.P.M
జననం : 01-01-1947 మరణం : 15-04-2024



మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం, మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది మాకు ఆదర్శంగా నిలిచిన మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్లు
శ్రీ పునుగుపాటి రవికుమార్ - శ్రీమతి పద్మ, శ్రీ పునుగుపాటి రమేష్ బాబు - శ్రీమతి అన్నపూర్ణ
మనువళ్లు - మనవరాళ్లు
పునుగుపాటి మల్లికార్జున చౌదరి, B.Tech - పునుగుపాటి రోజా, M.Pharmacy
పునుగుపాటి రాణా ప్రతాప్, B.Tech (USA) - పునుగుపాటి కామాక్షి, B.Tech
పునుగుపాటి సాయి రక్షిత, B.Tech (USA)
కుమార్తె - అల్లుడు : శ్రీమతి చెరుకూరి రాజేశ్వరి, (USA) - శ్రీ చెరుకూరి శ్రీనివాసులు, (USA)
మరిది - మరదలు : శ్రీ పునుగుపాటి బాబు - శ్రీమతి నాగేశ్వరి
కుమారులు - కోడళ్లు : పునుగుపాటి రంజిత్, B.Tech (USA) - హితశ్రీ, (USA)
పునుగుపాటి రాజేష్‌బాబు - అనూష, M.Pharmacy
మనవడు : పునుగుపాటి చేత్విక్ రాం సాయి

పెద్దకర్మ : తేది : 29-04-2024 సోమవారం సి.యస్.పురం మండలం, పెదగోగులపల్లి గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.

## మాజీ ఎమ్మెల్యే చీరాల టిడిపిలో చేరిక



బాపట్ల, మేజర్‌న్యూస్: వైసిపీ పార్టీ సినియర్ నాయకులు,మాజీ శాసన సభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి. టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాకప్పుకొని పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర వర్మ వెంట బాపట్ల జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు పమిడి భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## కాపు నేస్తం పథకం కు వైఎస్. పేరు పెట్టటం సిగ్గు చేటు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జీవిత కాలం అసమ్మతి నేత గాఉన్న,1000 మంది అమాయకుల హత్యలకు పాత్రధారి గా ఉన్న,కాపులకు జీవిత కాల ద్రోహిగా నిరూపించుకున్న వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు కాపు నేస్తం పథకం కు సి యం జగన్ రెడ్డి నామకరణం చేయడం కాపులను అవమా నించడమే నని కాపు ఉద్యమ నేత,సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు విమర్శించా రు.ఆదివారం భట్టిప్రోలులో విలేకరులతో మాట్లాడుతూ అనేక మంది కాపు,బలిజ ప్రజా ప్రతినిధుల మీద దాడులు,హత్యలకు సూత్రధారి రాజశేఖర రెడ్డి అని పేర్కొన్నారు. వంగవీటి మోహన రంగా హత్య కేసులో కీలక నిందితుడు గా నున్న వారికి రూ 500 కోట్ల విలు వచేసే ప్రభుత్వ భూమిని బహుమతిగా ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కాపుల కు ఆప ద్బాందవు డు గా ఉన్న దళిత నేత,మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని,జగన్ ను శ్రీనివాస రావు డిమాండ్ చేశారు.వెంటనే కాపు నేస్తంకు ముఖా నాయ కుడైన వైఎస్ఆర్ పేరును తొలగించాలని శ్రీనివాసరావు కోరారు.

## గౌడ పాలెం మహిళలు అనగాని గెలుపు కోసం విస్తృత ప్రచారం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్య ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని చెరుకుపల్లి గౌడ పాలానికి చెందిన మహిళలు పసుపు చీరలు కట్టుకొని ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా డాక్టర్ అనగాని కమల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు వీరంతా కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సైకిల్ గుర్తుకే ఓటు వేసి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగుల లీల గుడారంకమ్మ, లచ్చి అరుణ, వాకా వాణి, నాగుల సునీత, కాటూరి సుజాత, నాగుల కృష్ణ, దాసరి రత్నకుమారి, లచ్చి సుధా, యార్లగడ్డ గౌరి, వాకా గంగాభవాని, లచ్చి శివ, తదితరులు పాల్గొన్నారు.

## రాజభూపాల్ ఎన్నికల ప్రచారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొంగలవీడు గ్రామంలో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమా లు సంక్షేమ పథకాలను తెలియజేస్తూ జగనన్న పెట్టినటువంటి నవరత్నాలు గురించి తెలియజేయడం జరిగింది. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అధికారంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొంగలవీడు గ్రామ సర్పంచ్ లక్ష్మీప్రసన్న భర్త రాజభూపాల్, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవిత్ర బైబిల్, ఖురాన్, భగవద్గీత మా మేనిఫెస్టో: కోన రఘుపతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మేనిఫెస్టో అంటే మాకు పవిత్ర బైబిల్, ఖురాన్, భగవద్గీత తో సమానం అని అన్నారు కోనా రఘుపతి.బాపట్ల పట్టణం రథం బజార్ కోన ఛాంబర్ నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో బాపట్ల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఇచ్చి న మాటను వేదంగా భావించిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం.మేనిఫెస్టోని ఒక భగవద్గీత బైబుల్ కురాన్ లాగా భావించిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కనుకనే, గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి గడపని సగర్వంగా పలకరించ గలిగాం. ఇదొక చరిత్ర ఇచ్చిన మాట కచ్చితంగా తప్పాలి అన్నది చంద్రబాబుకు శాపం. మాట తప్పని మడం తిప్పని నైజం జగన్మోహన్ రెడ్డికి ఉన్న వరం. 2014 లోనే సూపర్ సిక్స్ హండ్రెడ్ హామీలను ఇచ్చి అట్టర్ ఫ్లాప్ అయిన ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం. ఈరోజు సూపర్ సిక్స్ అంటూ హామీలను కుదించినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.ప్రజలు చంద్రబాబుని నమ్మి నమ్మి మోసపోయారు.ఇక ఎప్పటికీ మేము మోసపోము. మా నాయకుడు, మా భవిష్యత్తు, మా నమ్మకం జగన్మోహన్ రెడ్డి అని ప్రజలు పూర్తిగా సిద్ధప డిపోయారు.వీరంతా గుంపులుగా, మందలుగా వచ్చినా ప్రజలు వారిని తరిమికొట్టడానికి పూర్తిగా సిద్ధమైపో యారు. అన్ని వర్గాల వారిని దృష్టి లో ఉంచుకోవడమే గాక, ముఖ్యంగా రైతు ఆధారితమైన మన రాష్ట్రానికి, ఆ కుటుంబాల ఆత్మవిశ్వాసం పెరిగేట్టుగా విద్య, ప్రజారోగ్యం మరియు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై దృష్టి పెట్టడం, పోర్టుల అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆర్థిక చోదకత మీద పూర్తిగా దృష్టి పెట్టడం ద్వారా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కి నిర్దిష్ట ప్రణాళికతో మేనిఫెస్టో మన ముందుకి తెచ్చిన జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. మేనిఫెస్టో పై క్లుప్తంగా వివరిస్తూ రాష్ట్ర భవిష్యత్ పై తన విజన్ తో కూడిన వైఎస్సార్సీపీ 2024 మేనిఫెస్టోను జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారని. మీ కలలు, నా పథకాలు అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందించిన నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోతో వచ్చే ఐదేళ్లలో ప్రతి ఒక్కరి జీవితం మరింత మెరుగుపడుతుందని కోన పేర్కొన్నారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ మేనిఫెస్టో అంటే మాకు పవిత్ర బైబిల్, ఖురాన్, భగవద్గీత తో సమానం అని పేర్కొంటూ నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టో అమలుపై ప్రమాణం చేస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసినట్లు వివరించారు. 2024 మేనిఫెస్టోలో కూడా నేను చేయగలిగినది మాత్రమే చెబుతున్నట్లు వివరించారు. మేనిఫెస్టో ప్రకటించి అమలు చేయలేని ముఖ్యమంత్రిగా తాను చరిత్రలో ఉండకూడదని భావిస్తున్నట్లు ఇచ్చి మాట నిలబెట్టుకుని చరిత్రలో హీరోగానే నిలవాలి అనుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**వైసీపీ మేనిఫెస్టో ...**

మహిళా సాధికారత, రైతన్నల కోసం, యువతకు నైపుణ్య శిక్షణ,రివల్యూషనరీ గవర్నెన్స్, నాణ్యమైన విద్య, ఆరోగ్యం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ & ఇండస్ట్రియల్ అభివృద్ధి, ప్రతి జిల్లాలో పి పి పి,మధ్యతరగతి ఆదాయ (ఎం ఐ జి) వర్గాలు & ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎన్నికల పరిశీలకులురాలు నల్లమోతు రూత్ రాణి, చేజర్ల నారాయణరెడ్డి, కాగిత సుధీర్ బాబు, జోగి రాజా, గావిని కృష్ణమూర్తి, చిలకల రాజశేఖర్ ప్రముఖ న్యాయవాది స్టాన్లీ, పేట వెంకటేశ్వర్లు, కొత్త కొండలు,నర్రావుల వెంకట్రావు, మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, బావపూరి రెస్టారెంట్ అధినేత బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనగాని గెలుపే మన లక్ష్యం: డాక్టర్ అనగాని కమల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ గెలుపే మన లక్ష్యం అని డాక్టర్ అనగాని కమల అన్నారు. ఆదివారం స్థానిక గౌడ పాలెం లో చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు ఆధ్వర్యంలో అనగాని కమల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జరిగే మేలును ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. గౌడు పాలానికి చెందిన మహిళలు పసుపు చీరలు కట్టుకొని ఆమె వెంట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరో చెప్పే మాయమాటలు నమ్మి మహిళలు మోసపోవద్దు మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి అని ఆమె తెలిపారు. కావున సైకిల్ గుర్తుకే ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షుడు పృథ్వి, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, ఎం ఆర్ కె మూర్తి, శ్రీరామ్ గౌడ్ యూత్ అధ్యక్షులు లచ్చి రామారావు, నాగుల నరేంద్ర, కందుల వెంకటేశ్వరరావు, నాగుల రామకృష్ణ, కాటూరి శ్రీహరి, లచ్చి నవీన్, లచ్చి వెంకటేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ చేసే వారిని ఎన్నుకోండి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రజాసేవ పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్న బూర్జువా పార్టీలను పక్కనబెట్టి నిజాయితీగా ప్రజాసేవకు అంకితమైన నాయకుల్ని ఎన్నుకోవాలని జై భీమ్ పార్టీ అభ్యర్థి దూరు భాగ్యరాజు తెలియజేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పెసర్లంక,పెదలంక, బలిజే పల్లి,జంపని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జై భారత్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ప్రజలను దూసుకుంటున్నాయన్నారు, నిజాయితీగా పనిచేసే నాయకులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు, టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి జై భారత్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,ఆయనతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన పెంచుకోవాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతానాగులవరం పంచాయితీ గొరుగుంతలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నియమావళి విధి విధానాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ప్రకాశం జిల్లా ఎస్పీ గరడ్ సుమిత్ సునీల్ పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి గొడవలు జరగకుండా సామరస్యంగా సజావుగా జరిగేందుకు ఓటర్లు సహకరించాలని, ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన ఓటర్లను వత్తిళ్లను ప్రభావితం చేసే విధంగా పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి డియస్పి అశోక్ వర్ధన్, పొదిలి సిఐ మల్లికార్జున, తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్ పాల్గొన్నారు.

## టీడీపీలో 5 కుటుంబాలు చేరికలు



దర్శి, మేజర్‌న్యూస్: వైసిపిని వీడి ఐదు కుటుంబాలు టిడిపిలో చేరారు. ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ గ్రామం నుండి ఐదు కుటుంబాలు వైసీపీని వీడి దర్శి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ సమీక్షంలో టిడిపిలోకి చేరారు. ఆ గ్రామా నికి చెందిన పాలపర్తి అభిషేకం, శ్రీను, బాబు, సాయిబాబు, ఎరిసేలం టి డిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుంకర రాఘవరెడ్డి, ఎంపీటీసీ పాలపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం కీలక దశలో ఉన్న నేపథ్యంలో మద్యం విక్రయాలు, తదితరాల పై గట్టి నిఘా ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అక్రమ మద్యం రవాణా, మద్యం విక్రయాలు తదితర విషయాలపై పోలీస్,ఎక్సైజ్,సెబ్,ఎన్నికల వ్యయ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు 2450 మందిని బైండోవర్ చేసామని, అదేవిధంగా జిల్లాలో ఇప్పటివరకు 28 లక్షల 45 వేల రూపాయల విలువ గల 22,886 లీటర్ల మద్యం ను సీజ్ చేసామన్నారు. ఎన్నికల్లో మద్యం సరఫరాను అరికట్టడానికి అక్రమ మద్యం డంప్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మద్యం షాపుల విక్రయాలపై నిఘా పెంచాలన్నారు. ఎన్నికల సందర్భంగా మద్యం అక్రమ రవాణా జరగకుండా బస్టాండ్ లవద్ద ,రైల్వే స్టేషన్ లవద్ద తనిఖీలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారిపై మద్యం అక్రమ రవాణా జరగకుండా వాహనాలు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గతంలో కంటే ఎక్కువ అమ్మకాలు జరుగుతున్న మద్యం షాపులను గుర్తించి, వాటిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఈ సమా వేశంలో అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా ఎక్సైజ్ సూపరి ంటెండెంట్ అరుణ కుమారి,జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు, జిల్లా ఆడిట్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# మహీధర్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇస్తా...

**మొదటి పేజీ తరువాయి** చూస్తే సుమతి శతకంలోని తెప్పలుగా చెరువులు నిండినా కప్పలు పదివేలు చేరుగదరా సుమతి అని గుర్తుకొస్తున్నాయి. ఎన్నికలు వస్తున్నాయని చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, టివి5 నాయుడు వస్తున్నారని, కానీ ఏపిలో ఎక్కడ నివాసం ఉంటున్నారు. వీరంతా ఎన్నికల్లో ఓడిన వెంటనే హైదరాబాద్‌కు వెళ్లిపోతారని అన్నారు. ఇది వీరికి మన రాష్ట్రంతో ఉన్న అనుబంధం, ఈ నాన్‌లోకల్ కిట్టి పార్టీ సభ్యులకు, ఈ నయా ఈస్ట్‌ఇండియా కంపెనీ సభ్యులకు మన రాష్ట్రం, ప్రజలు అంటే కేవలం దోచుకునేందుకు పంచుకునేదుకు, వీరిలో ఎవరూ మనకు మంచి చేసిన చరిత్ర లేదన్నారు. ఈ 58 నెలల కాలంలో ఆరేడు కొత్త వ్యవస్థలను తీసుకొచ్చామన్నారు. తన పాలన బాగుందంటే ఓటు వేయాలని కోరారు. చంద్రబాబుకు ఓటు వేస్తే డిబిటి ద్వారా నిధులు దత్తపుత్రుడికి, ఈనాడు, ఏబిఎన్ టివి5, వదినమ్మకు, జన్మభూమి కమిటీలకు వెళుతాయి కాని తాను డిబిటి ద్వారా అక్క చెల్లెలమ్మల ఖాతాల్లోకి నేరుగా వేస్తున్నాను అన్నారు. ఇప్పటికే 2.70 లక్షల కోట్లు ఇచ్చామన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు, ఢిల్లీ నుంచి మోది ఫోటో తెప్పించి మ్యానిఫెస్టో అని ప్రతి ఇంటికి పంపాడని, వాటిలో ఏ హామీ నిలబెట్టుకున్నారో చెప్పగలరా అని ప్రశ్నించారు.

**మహీధరన్నకు ఎమ్మెల్సీ ఇస్తా...**

ఎన్నికల ప్రచారంలో భాగంగా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మహీధర్‌రెడ్డి మంచి వాడు సౌమ్యుడు అని ఈసారి బీసీలను తీసుకురావాలి బీసీల కోసం ఒక్క అడుగు వెనక్కు వేయాలి తరువాత ఎమ్మెల్సీ ఇస్తాను నిన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని మహీధర్‌రెడ్డితో అన్నట్టు తెలిపారు. ఆయన ఒక్క మాట అనకుండా నీవు అడిగావు నేను చేసిపెడతా అన్నారని చెప్పారు. మొదటి అవకాశం వచ్చినప్పుడు చట్టసభలో కూర్చోనబెడుతానని తెలియజేశారు.

**మధు, విజయసాయిరెడ్డిలను గెలపించండి**

మధు మంచి వాడు మీలో ఒకడు మీ ఆశీస్సులు మధుపై ఉండాలని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డి ఎంపిగా మంచి వాడు సౌమ్యుడు అని కష్టసుఖాలలో తనతో ఉండి ముందుకు అడుగులు వేయించారన్నారు. వీరిద్దరిపై ప్రజల ఆశీస్సులు ఉండాలన్నారు.

**కందుకూరు అభివృద్ధి ఊసేలేదు**

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయ ప్రచారంలో కందుకూరు అభివృద్ధిపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం చర్చనీయాశంగా మారింది. రామాయపట్నం పోర్టు శంకుస్థాపన సమయంలో 22 నెలల క్రింత జగన్‌మోహన్‌రెడ్డి కందుకూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై సుమారు 70 కోట్ల రూపాయల హామీలు ఇచ్చారు. అవి నేటి వరకు కార్యరూపం దాల్చలేదు. కానీ ఎన్నికల ప్రచారంలోనైనే కందుకూరు అభివృద్ధిపై ప్రకటన చేస్తారని ప్రజలు భావించినా, కేవలం రాజకీయ ప్రచారంతోనే సభను ముగించారు.

# నీలం కృషితో రేప్ కేసుల్లో రూ.11.25లక్షల రిలీఫ్ మంజూరు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద నమోదైన మూడు రేప్ కేసుల్లో బాధితులకు 11.25 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. 2019లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, అత్యాచారాలకు గురైన ఎస్సీ ఎస్టీ మహిళలకు ఇవ్వాల్సిన రిలీఫ్ మరియు ఉద్యోగాలను ప్రభుత్వం నిలిపివేసింది. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 మేరకు అత్యాచారానికి గురైన మహిళలకు రిలీఫ్ మరియు ఎంప్లాయిమెంట్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, జగన్ అధికారంలోకి వచ్చాక, అత్యాచారానికి గురైన ఎస్సీ ఎస్టీలకు రిలీఫ్ గాని ఉద్యోగాలు గాని ఇవ్వలేదు. 2021 ఫిబ్రవరి 4న సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన స్టేట్ లెవెల్ హైపవర్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ భేటీ అయింది. ఈ భేటీలో అత్యాచార మహిళలకు రిలీఫ్ ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. స్టేట్ లెవెల్ హైపవర్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో ఈ మేరకు తీర్మానాలు కూడా చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలు కూడా ప్రభుత్వంలో అమలు కాలేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అత్యాచార బాధిత మహిళలకు రిలీఫ్ ఎంప్లాయ్మెంట్‌ను నిలిపేశారు. ప్రకాశం జిల్లాలో మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సి యువతి (బల్లా మెర్సీ రాణి)పై కంభం మండలం ఔరంగాబాద్‌కు చెందిన సన్నపురెడ్డి అశోక రెడ్డి అత్యాచారం చేశాడు. మద్దిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సీ విద్యార్థిని (రావినూతల భాగ్యమ్మ)ను ఆటో డ్రైవర్ బలవంతంగా తీసుకెళ్లి అత్యాచారానికి తెగబడ్డాడు. తాళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సీ దివ్యాంగురాలు (తోకల నాగమ్మ)కు ఫేస్బుక్ ద్వారా పరిచయమైన షేక్ మహబూబ్ జాన్, బాధితురాలిని మోటార్ సైకిల్ పై తీసుకెళ్లి అత్యాచారం చేసాడు. ఈ మూడు రేప్ కేసుల్లో రిలీఫ్ రాకపోవడంతో, బాధితులు దళిత నేత నీలం నాగేంద్రరావును ఆశ్రయించారు. దీంతో నాగేంద్రరావు జిల్లాకు చెందిన మంత్రులు ఆదిమూలపు సురేష్, బాలినేని శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రులు మేరుగ నాగార్జున, పినిపే విశ్వరూప్‌లను అనేక సార్లు కలిసి మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ రేప్ కేసుల్లో రిలీఫ్ ఎంప్లాయ్మెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్లో అట్రాసిటీ చట్టం అమలు కావటం లేదని, ఆఖరికి ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలు కూడా అమలుకు నోచుకోవడం లేదని నాగేంద్ర ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలోని స్పందన భవన్ కు వచ్చిన మంత్రులను నిలదీశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. దీంతో నీలం నాగేంద్రరావు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు జిల్లాలోని మార్కాపురం రూరల్, మద్దిపూడి, తాళ్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన 3 ఎస్సీ ఎస్టీ రేప్ కేసుల్లో, ఒక్కో బాధితురాలికి 3 లక్షల 75 వేల రూపాయల చొప్పున మూడు కేసుల్లో, 11.25 లక్షల రూపాయలను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఎస్సీ ఎస్టీ రేప్ కేసులకు సంబంధించి మొదటగా ఈ మూడు కేసుల్లోనే రిలీఫ్ ఇచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి తమకు రిలీఫ్ వచ్చేలా చేసిన, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావుకు బాధిత యువతులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే ఫ్యాన్‌కు ఓటు వేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపిని ఆదరించాలని ఎమ్యెల్యే అభ్యర్థి సతీమణి దద్దాల మంజు భార్గవి, జడ్పిటీసి కస్తూరిరెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని బల్లిపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి దద్దాల నారాయణ యాదవ్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సరితరెడ్డి, ఎంపిటిసి పరిసిపోగు దేవసహాయం, గంగసాని రామ సుబ్బారెడ్డి, కోటంశెట్టి మోహనరావు ,మాజీ ఎంపిటిసి బాల మాలకొండయ్య, సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి నియోజకవర్గం యువ నాయకులు సంగటి మహేంద్ర రెడ్డి, రైతు నాయకులు పోలక సిద్ధారెడ్డి,



వొకమళ్ళ రాజశేఖర్ రెడ్డి,గోపాల్ రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ నారాయణ రెడ్డి, మధు సుధన్ రెడ్డి, గురవజీపేట సర్పంచ్ రవి, చల్లగాలి, గురుస్వామి, పాలకొల్లు నాగిరెడ్డి, మీసాల వెంకటేశ్వర్లు, కాకర్ల పెద్ద మాలకొండయ్య, టమాటం పోలయ్య, తిరిపాలు, అంకిరెడ్డి, బ్రహ్మయ్య, దేవయ్య, డేవిడ్, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో 25 కుటుంబాలు చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో టీడీపిలోకి వలసలు కొనసాగుతున్నాయి .పామూరు మండలం దూబగుంటకు చెందిన ఉడుముల ప్రభాకర్ రెడ్డి ,దండే తిరుపతయ్య ,ఉడుముల నాగార్జునరెడ్డి, కందుల కృష్ణారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి మరో 25 కుటుంబాలు టీడీపి ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వైసీపిని వీడి టిడిపిలో చేరారు .పార్టీలో చేరిన వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయుడును సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐయిదేళ్ళ వైసీపి పాలనలో కనిగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సూన్యమని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా చేస్తారని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్యెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు బోయళ్ళ నారాయణరెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, పోకా నాయుడు, పోతురాజు వెంకట్రావు, గంగరాజు తదితరులు ఉన్నారు.

## జనసేనలోకి చేరిక



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని దీన్నేపురంలో వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబు టౌన్ అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ మండల అధ్యక్షులు శివప్రసాద్ ప్రసాద్ సమక్షంలో జనసేన పార్టీలోకి ఉప్పలపాటి శ్రీనివాసరావు, ఉప్పలపాటి నాగేశ్వరావు, కందుకూరి లక్ష్మణ, వెంగ్గిశెట్టి యలమంద, దమ్మాలపాటి శ్రీనివాసరావు, రాయల్లా ఆంజనేయులు, రవాణ శ్రీనివాసరావు, విన్నకోట బులక్ష్మి, నాగేశ్వరావు చేరారు. ఈ కార్యక్రమంలో ధరిమడుగు నాగరాజు, యాదాల కోటి, ముత్యాల సురేష్, మురళి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవ గుణం అలవార్చుకోవాలి

### మెగా వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: యువత సేవ గుణం అలవర్చుకొని తోటి వారికి సహాయ పడాలని ఎన్టీయర్ ట్రస్ట్ మాజీ సి.ఈ.ఓ ఏళ్ళ మోహన్ రావు, దర్శి సి.ఐ.టి.యు నాయకులు బోడపాటి హనుమంత రావు అన్నారు.మండలంలోని వేంపాడు గ్రామంలో నరసరావుపేట మ్యాక్స్ కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో బోడపాటి హనుమంతరావు యాళ్ల మోహన్ రావు సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వేంపాడు ముండ్లమూరు పోలవరం శంకరాపురం తదితర గ్రామాల నుండి వచ్చిన రోగులకు మాక్స్ కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు వై శివప్రదీప్, వై హేమ శ్వేత, వై శ్రీ హర్ష, మన్నె గౌతములు 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన రోగులకు ఉచితంగా బోడపాటి హనుమంతరావు, యాళ్ల మోహన్‌రావులు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గంగినేని లింగమూర్తి, ముప్పాళ్ళ కోటేశ్వరరావు, బోడపాటి ధనవంతరావు, మేదరమెట్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. మెగా శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు భోజనం ఏర్పాట్లు చేశారు.

## అందరికీ అమ్మ శ్రీ పోలేరమ్మ



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి అన్నదాన మహోత్సవం ఆదివారం ఉదయం108 కలశాలతో విశేష అభిషేకం. అర్చన 11:30 నిమిషములకు మహా హారతి మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం జరిగింది. సాయంత్రం భజన, కోలాటాలు, పాటకచేరి నిర్వహించారు. అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ తల్లి అభివృద్ధి కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అవినీతి వైసీపీని తరిమికొట్టాలి

- కొండారెడ్డిపల్లి ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: బీసీలను దారుణంగా మోసం చేసిన చరిత్ర వైసీపీదని అవినీతి వైసీపీని తరిమికొట్టాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు యాదవ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి, వగ్గంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని వగ్గంపల్లి పంచాయతీలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఓటు వేసి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, టిడిపి నేతలు ఉప్పుగండ్ల రమేష్, రావి నాగార్జున చౌదరి, పోకా నాయుడు, డేగా నాగరాజు, ఎలికా నాగశేషులు, పారా వెంకటేశ్వర్లు, ముక్కు తిరుపతయ్య, గుమ్మలంపాటి ప్రసాద్, మల్లెల రాజారావు, పాములపాటి రమణయ్య, కొల్లూరి నరసింహులు, కొల్లూరి మల్లికార్జున, శ్రీరాం నాగార్జున, నల్లపాటి నాగభూషణం, డబ్బుకొట్టు వెంకటేష్, డబ్బుకొట్టు రమణయ్య, చావా పెద బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశ రాష్ట్ర అభివృద్ధి



రేపల్లె, మేజర్‌న్యూస్: దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలని రేపల్లె కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు ఆదివారం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఒక మతతత్వ పార్టీతో ఎదుర్కొంటున్నాం అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల సందర్భంగా భావ సారూప్యత కలిగిన పార్టీలన్నీ ప్రజాస్వామ్య పరిరక్షణకు కోసం మతతత్వ పార్టీ అయిన బీజేపీని ఓడించే దిశగా ఒక్కటై కలసి పనిచేయాల్సిన అవసరం ఉందని మోపిదేవ పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ కుల, మత, వర్గాల పేరుతో విచ్ఛిన్నం చేస్తున్న ఈ సమయంలో ఇండియా కూటమిని గెలిపించిచే దిశగా ప్రతి ఒక్కరూ కదలిరావాలని, రేపల్లె అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజా పాలనకు మద్ధత్తుగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ%% సెక్యులరిజం భావాలు కలిగిన కాంగ్రెస్ పార్టీ గెలుపు అవశ్యకతను వివరించారు. దేశానికి ప్రమాదకరమైన బీజేపీని ఓడించాల్సిన అవసరం ఎంతుందో, రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు గెలుపు కూడా అంతే అవసరమని అన్నారు.ఈ సమాఎేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసన. రామకోటేశ్వరరా వు,కే.నాగ బాబు,ఏ. నారాయ ణ,దేవస హాయం,జగదీష్,జై రామయ్య,నారా యణమూర్తి,సిపిఎం పార్టీ నాయకులు వై.కిషోర్,కె.ఆశీర్వాదం కేవీ.లక్ష్మణరావు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్మోహన్ రెడ్డి: అశోక్ బాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు జరుపుతూ, సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనే వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు,బాపట్ల ఎంపీ నందిగం సురేష్ లు అన్నారు.ఆదివారం సాయంత్రం భట్టిప్రోలు మండలంలోని ఐలవరం గ్రామంలో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా వెల్లటూరు బాపట్ల జాతీయ రహదారి నుండి ఐరవరం గ్రామ పార్టీ శ్రేణులు ఊరేగింపుగా గ్రామంలోనికి నాయకులను తీసుకువెళ్లారు.దారి వెంట పూల జల్లులు కురిపించారు.పలుచోట్ల మహిళలు నాయకులకు హారతులు ఇచ్చి దీవించారు.ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ అమలు కానీ హామీలు చెప్పి ప్రజలను మోసం చేసే మనిషి జగనన్న కాదని చేయగలిగినవే చెబుతారని, చెప్పాడంటే చేస్తాడని మాట తప్పే మనిషి జగన్మోహన్ రెడ్డి కాదని వారన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో అమలు చేయగలిగిన ప్రతి హామీని పొందుపరిచారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో లో 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సుపరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు,జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోని కి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.అందుకోసం ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మైన మా ఇరువురిని అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అనుభవ నరేంద్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నరేంద్రకు అశోక్ బాబు,నందిగం సురేష్ లు పార్టీ కండువా మెడలో వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ ప్రచారంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు,మాజీ ఎంపీపీ మాచర్ల హేమ సుందర రావు, భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు,జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,సూరేపల్లి, భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ లు గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు,గుమ్మడి సాంబశివరావు,వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చియ్య శాస్త్రి,మాచర్ల వీరేంద్ర,మాచర్ల వెంకటరంగయ్య,జే రామాంజనేయులు,కుందేటి రమేష్, వేల్పూరి బాలసుబ్రమణ్యం, ఐలవరం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఆనందబాబు,కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ భట్టిప్రోలు గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో 20వ రోజైన ఆదివారం భట్టిప్రోలు మసీదు సెంటర్ నుండి,పొండు రోడ్డు,ముస్లిం బజార్,ఎస్టీ కాలనీ,బాలశౌరి కాలనీ తదితర ప్రాంతాలలో,భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు.తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదన్నారు. డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు చేయూతనిధులు బటన్ నొక్కి నాలుగు నెలలు అయినా కూడా అందలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచా రు.ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు మల్లికార్జునరావు, యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,యడ్ల జయశీలరావు వంగర వీరయ్య,కనపర్తి సుందరరావు,డొక్కు శ్రీనివాసరా వులు,యడ్ల జయశీలరావు,వక్కడాల ఆనంద్, కొలుసు శ్రీమన్నారాయణ, వంగర వీరయ్య,ఆదిన తాండవ కృష్ణ, ఇర్ఫాన్ బేగ్,కౌతరపు శివ నాగేశ్వరరావు,కుంచే శంకర్రావు, పోతన శివ నాగేశ్వరరావు,జవ్వాది సుబ్బారావు, జనసేన నా యకులు యర్రంశెట్టి రవీంద్ర,య ర్రంశెట్టి శంకర్, పోతా బత్తుని వెంకటకృష్ణ,ఓబులు శెట్టి రాంబాబు, కొలుసు శ్రీమన్నారాయణ, మాటూరు నాగేశ్వరరావు,మధు, నాగిశెట్టి సుబ్బారావు, ఇంతియాజ్,కుందేటి కోట్లు,కనపర్తి రమేష్, పోకూరి సురేంద్ర,వేల్పూరి వెంకట్రావు,లంకా మురళి, బలిజేపల్లి అర్జునరావు, సుబ్బు,శంషుద్దీన్, యార్లగడ్డ పాండు రంగారావు, పునుగుపాటి పున్నారావు,ఆదిన బసవన్నయ్య, ఆదిన తాండవ కృష్ణ, ఇంతియాజ్,కుక్కల గోపి,బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బిఎన్ సమక్షంలో 20 కుటుంబాలు చేరిక



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నాగులుప్పలపాడు మండలం కె.తక్కేళ్లపాడు గ్రామంలో మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి మీ విజయ్ కుమార్‌ని, బాపట్ల పార్లమెంట్ ఎన్డీయే అభ్యర్థి తేన్నేటి కృష్ణ ప్రసాద్‌ని ఆశీర్వాదించాలని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి గుమ్మడి సాయిబాబా, మండల మాజీ జడ్పీటీసీ షేక్ ఖాజావలి, గ్రామ పార్టీ అధ్యక్షులు నూతలపాటి శంకర్, దివి పున్నారావు, మారెళ్ల వెంకట శేషయ్య, గ్రామ సర్పంచ్ నూతలపాటి రామ్ మోహన్ రావు, చావ శేఖర్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, మండల మహిళ అధ్యక్షురాలు గూడూరి ఝాన్సీ, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు జాన్సన్, సెల్వం, కనగాల శ్రీనివాసరావు, మండల జనసేన ఉపాధ్యక్షులు కొనిజెటి ధనుష్, మక్కెన హనుమంతరావు, నందిగం కోటయ్య, పురుగుల్లా వేణు బాబు, పురుగుల్లా శ్రీనివాసరావు, కొమ్మినేని రమేష్ బాబు, నూతలపాటి మురళి, కాకర్ల వెంకటేశ్వర్లు, నూతలపాటి వెంకటేశ్వర్లు, మక్కెన సుభాష్ చంద్రబోస్, కాకర్ల రంగారావు, పులి శ్రీనుగాలి చంద్రక్, పొనుబోతు సునీల్, మండల కోశాధికారి మెట్టు సుబ్బయ్య నాయుడు, స్వర్ణ కిషోర్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తర్లుపాడు నుండి మార్కాపురం వెళ్లే దారిలోనిబైకు అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన, తర్లుపాడు సీత నాగులవరం సమీపానగల మూలమలుపున సంఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కంభం మండలం, లింగాపురం గ్రామానికి చెందిన అన్నెం రామ సుబ్బారెడ్డి (62) ఈయన అల్లూరి పోలేరమ్మ వద్ద ఒక ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు వెళ్తుండగా మార్గమధ్యంలో బైక్ అదుపుతప్పి మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న తర్లుపాడు మండల ఎస్సై వేముల సుధాకర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈయనకు భార్య పిల్లలు ఉన్నారు. ఈ మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపో యారు. ఎస్సై వేముల సుధాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ వీడి టీడీపీలో చేరిన 25 కుటుంబాలు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దూబగుంట గ్రామానికి చెందిన వైసిపి 25 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. దూబగుంట గ్రామ కమిటీ అధ్య క్షులు దయిండే శివశంకర్ ఆధ్వర్యంలో ఆదివారం కనిగిరి టిడిపి కార్యాలయం లో ఎన్డీఏ కొటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పోతురాజు వెంకట్రావు, దయిండే తిరుపతయ్య,ఉడుముల ప్రభాకర్ రెడ్డి, కందుల కృష్ణారెడ్డి, చింతలపూడి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్యనాయుడును కలిసిన మాధవప్రసాద్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం హైదరాబాద్ హైటెక్స్ నందు జరిగిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనుమరాలు వివాహ వేడుకల సందర్భంగా మండలంలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ కనిగిరి, ఉదయగిరి ప్రాంతానికి చెందిన పలువురు వెంకయ్యనాయుడును కలిశారు. ఈ సందర్భంగా పలువురు గురించి పేరుపేరునా అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్యనాయుడును కలిసిన వారిలో మాధవప్రసాద్, డాక్టర్ పెనుబాకుల ప్రసాద్, అడుసుమల్లి కొండయ్య చౌదరి, కొంపల్లి సత్యం పలువురు ఉన్నారు.

# టీడీపీ పాలనలో నే రాష్ట్ర అభివృద్ధి-ప్రజల సంక్షేమం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని మాజీ మంత్రి వేమూరు టిడిపి అభ్యర్థి నక్కా ఆనంద బాబు తెలియజేశారు,ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం మండలంలోని పెరవలి పాలెం,పెరవలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా దిగజారి పోయిందని రాష్ట్రానికి రాజధాని లేని దుస్థితికి చేరిందన్నారు.పాలన అస్తవ్యస్తంగా తయారై ప్రజలకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. సంక్షేమం పేరుతో ప్రజలను దోచుకున్నారన్నారు. దళిత,బలహీన వర్గాలకు అందించే అనేక సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. ప్రజల సంక్షేమం, సుపరిపాలన,రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.రైతులు పండించే పంటలకు సకాలంలో నీరు అందించాలంటే అది తెలుగుదేశం ప్రభుత్వంనే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే డీఎస్సీ పై సంతకం,పోలవరం ప్రాజెక్ట్,అమరావతి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. భావి తరాల భవిష్యత్తుకు,యువత ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను,ఎంపీ అభ్యర్థిగా తేన్నేటి కృష్ణ ప్రసాద్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో ఆయన వెంట పార్టీ నాయకులు,జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్,మండల పార్టీ అధ్యక్షుడు దండే వెంకట సుబ్బారావు,పార్టీ నాయకులు మాజీ ఎంపిపి చవ్వాకుల రాఘవరావు,కంచి సీతారామయ్య,దాసరి చిన్న,యిక్కుర్తి నాగేశ్వరరావు (నాగయ్య),దాది లక్ష్మణరావు, బోడపాటి బసవేశ్వరరావు, లంకోజి మల్లేశ్వర రావు, గోపాళం సుబ్బారావు,కేసన శివకృష్ణ,బండారు సూరిబాబు, ప్రసాదం రామయ్య, కుంచె హరి,జనసేన పార్టీ నాయకులు దాది సీతారామయ్య, చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు,బండారు సూర్యనారా యణ,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 27వ బ్లాక్‌లో దుర్గా కుమారి ఎన్నికల ప్రచారం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 27వ బ్లాక్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు సతీమణి దుర్గా కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి తిరిగి వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మహిళా నాయకులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## పూలసుబ్బయ్య కాలనీలో వైకాపా నేతల ప్రచారం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీ 13వ బ్లాకు 46 బూత్‌లో వైఎస్సార్సీపీ ప్రచార కార్యక్రమం అర్బన్ హాస్పిటల్ ఏరియా నందు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ 2 చాత్రాజుపల్లి అంజమ్మ, శ్రీనివాసులు, బీసీ నాయకులు రాచకొండ శ్రీనివాసులు, 46 బూత్ ఇంచార్జ్ షేక్ కరీముల్లా, ఎస్సీ నాయకులు దేవ సహాయం, శ్యామ్, చిట్టిబాబు, షేక్ సుభాని, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిగిరి వైసీపీలోకి కొనసాగుతున్న వలసల జోరు



హనుమంతుడిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్లపల్లి పంచాయతీకి చెందిన బొజ్జ యోహాన్, బొజ్జ జేమ్స్, గూడూరి ఏసు, గూడూరి నాగేషు, బొజ్జా ప్రకాశం, గూడూరి బాబు, బొజ్జ విల్సన్, బొజ్జ విక్కీ ఆదివారం టీడీపీ వీడి వైసీపీలో చేరారు వారికి కండువాలు కప్పి పార్టీలోకి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## ఇర్షాద్ కుటుంబాన్ని పరామర్శించిన లలిత్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి జనసేన నాయకులు షేక్ ఇర్షాద్ గుండె పోటుతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను దర్శి టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ పరామర్శించారు. దర్శి పట్టణం, పుచ్చలమెట్ట 19వ వార్డ్‌లోని జనసేన నాయకులు షేక్ ఇర్షాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. వారి ఇంటిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లలిత్ సాగర్ కుటుంబసభ్యులకు మనోధైర్యం ఇచ్చారు.

## పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓటు వెయ్యండి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో మార్కాపురం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రచార కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి జంకే వెంకట రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు వెన్న హనుమారెడ్డి ప్రచార రథంలో పర్యటించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చే విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అదుకున్నారని అన్నా రు. మీ ఇంటికి మేలు జరిగి ఉంటేనే ఓటు వేయమని అడి గే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి,జడ్పిటిసి వెన్న ఇందిరా, సర్పంచ్ పల్లె పోగు వరాలు, జిల్లా జేఏసీ కన్వీనర్ భవనం రామచంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్, మండల కన్వీనర్ మురారి వెం కటేశ్వర్లు, తర్లుపాడు మండల నాయకులు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి, మంద కొండారెడ్డి, వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలవరంలో ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో ఆదివారం 225 బూత్ లో మే 13 వ తారీకు జరుగు ఎలక్షన్ క్యాంపింగ్ కి ప్రచార పర్వంలో బూత్ పరిధిలో నియోజకవర్గ అభ్యర్థి నక్కా ఆనంద బాబు,పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తేన్నేటి కృష్ణప్రసాద్ ల ను అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజల ను చైతన్య పరచడమైనది. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ ను ఇంటింటికి ప్రచారం నిర్వహిం చారు.ప్రచారంలో టిడిపి నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు,కూరపాటి రఘురామయ్య,మాచర్ల నాగే శ్వరరావు,మాచర్ల సత్యనారాయణ,దీవి చంద్ర శేఖర్ మరియు మాచర్ల మురళీకృష్ణ మరియు గ్రామ తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్లూరు ఎస్సీ కాలనీలలో డాక్టర్ నక్కా, అఖిలేష్ ఎన్నికల ప్రచారము



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం మైన కొల్లూరు లోని ఎస్సీ , ఎస్టి కాలనీలలో ఆదివారం సాయంత్రం కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు తో కలసి ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ 6 పథకాలు ప్రచారం గురించి ప్రజలకు వివరించారు వేమూరు నియోజకవర్గం భావితరాల భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమిస్తూఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా, సాహసోపేతంగా ఎదుర్కొంటున్న మన నాయకుడు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు నాయకత్వాన్ని బలపరిచే ప్రచార కార్యక్రమం ప్రారంభం లో భాగంగా ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన అభ్యర్థి నక్క ఆనంద్ బాబును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి ప్రజలను ఈ ప్రచార కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు అధికారి ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, జనసేన కొల్లూరు మండల పార్టీ అధ్యక్షులు చలమయ్య, కొల్లూరుపాలెం సొసైటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర రామ్మోహన్ బాబు, గుమ్మడి శివ, కొల్లూరుగ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ , తెలుగుదేశం పార్టీ నాయకులు దూళిపూడి కృష్ణ, గుత్తికొండ జ్ఞానానంద భగవాన్, సిగిరిసెట్టి రాఘవరావు, జనసేన పార్టీ నాయకులు సమ్మెట దుర్గాప్రసాద్ , ఉప్పు భాస్కరరావు,తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు గొరికపూడిప్రసాద్, మున్నంగి విజయ్ పెదపూడి నాగేశ్వరరావు,మేరకనపల్లి ప్రభాకర్ రావు, బుర్రి జగన్ ఎడ్ల శ్రీను, కొమ్ము తులమాన్ కొండూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి: పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జమ్మూ కాశ్మీర్ నుండి వచ్చిన ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్ సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టపాలెం, ఒడ్డుపాలెం గ్రామాలను పోలీస్ అబ్జర్వర్, జిల్లా ఎస్పీ కలసి సందర్శించి ఓటర్లకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనే విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ధైర్యంగా, నిర్భయంగా పోలింగ్ రోజు తమ ఓటు వేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడంలో ఓటర్లు తమ వంతు పాత్రను పోషించాలని, గ్రామాలు, కాలనీలలో ఎన్నికల వేళ గొడవలు, అల్లర్లకు పాల్పడకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా పోలీసు వారికి సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమన్నారు. ఎన్నికల నియమావళి పట్ల, ఎన్నికల్లో ప్రజల పాత్ర పట్ల అవగాహన కల్పించడం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు, ప్రజల రక్షణ, భద్రతకు భరోసా కల్పిస్తూ పోలీసులు, పోలీసు స్వాట్ టీం, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ (పోలీసు కవాతు), ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, ఓటర్లను ప్రలోభ పెట్టిన అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నియమావళిపై అవగాహనతో కల్పించడంతో పాటుగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా ఎదుర్కొనేలా స్వాట్ టీము యాక్షన్ డ్రిల్, నిరాయుధ పోరాటం డ్రిల్ నిర్వహించింది. ముందుగా జిల్లా ఎస్పీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం అర్ధవీడు, తర్లుపాడు, పెద్దారవీడు పోలీస్ స్టేషన్ల లిమిట్స్‌లలో పలు గ్రామాలను సందర్శించి ఓటర్లకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి, ఎలక్షన్ సమయంలో ఏమి చేయవచ్చు, ఏమి చేయ కూడదు అనే విషయాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, పొదిలి సిఐ డి.మల్లికార్జున, కంభం సీఐ రామకోటయ్య, వై.పాలెం సీఐ రాములు నాయక్, అర్ధవీడు ఎస్సై అనీత, తర్లుపాడు ఎస్సై సుధాకర్, పెద్దారవీడు ఎస్సై సైదులు, త్రిపురాంతకం ఎస్సై సాంబ శివయ్య, తదితరులు ఉన్నారు.

# జగన్ రెడ్డి పాలనలో దళితులపై ధమనకాండ

## కొంగపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ సాగించాడని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొంగపాడు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ఉదయం ఎన్నికల ప్రచారం చేపట్టారు. తెదేపా అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు మా మేనమామలు అంటూ చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ దళితులపైనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడని అన్నారు. విదేశీ విద్య, ఎన్టీఆర్ స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి 27 పథకాలను రద్దు చేసి దళితులను విద్యాపరంగా ఎదగకుండా అడ్డుకున్నాడని, వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించాడని విమర్శించారు. కార్పొరేషన్ రుణాలు రద్దుచేసి దళిత యువతకు ఉపాధి లేకుండా చేసి దళితులపై దమనకాండ చేసిన జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల ముందు కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధిస్తామని గర్జించిన జగన్ తానే కేంద్రం ముందు మెడ వంచిన సంగతి అందరూ గమనించాలన్నారు. ప్రత్యేక హెూదా సాధన కోసం తెదేపా కట్టుబడి ఉందని గతంలో మాదిరిగా గర్జనలు లేవని, ప్రత్యేక హెూదా కోసం నిరంతర కృషి కొనసాగిస్తామన్నారు. రకరకాల కార్పొరేషన్ లు పెట్టి వాటి ద్వారా వందల కోట్లు ఖర్చు చేశామని మేనిఫెస్టోలో గొప్పలకు పోయాడని, నిజానికి కేవలం పది మందికి పదవులు ఇచ్చేందుకే వైఎస్ జగన్ కులానికో కార్పొరేషన్ పెట్టారు కానీ వాటికి నిధులు, విధులు లేవని అన్నారు. అందరికీ అమలు చేసే పథకాలనే ఆయా కార్పోరేషన్ల ద్వారా అమలు చేసినట్లుగా చూపించి దానిని సదరు కులానికి జరిగిన ప్రత్యేక లబ్ధిగా చూపించడం జగన్ మార్కు మోసం అని అన్నారు. చేసింది కొంత... చేసినట్టు చెప్పుకుంటున్నది మాత్రం కొండంత... ఇదే జగన్ తీరు అన్నారు. మొదలు పెట్టినది కూడా పూర్తి చేసినట్లుగా చెప్పుకుంటూ చివరికి జర్నలిస్టులకు కుచ్చు టోపీ పెట్టేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ప్రజలు జగన్ ను నమ్మే పరిస్థితిలో లేరని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలను మోసం చేస్తున్న జగన్

**- టిడిపి హయాంలోనే డ్వాక్రా మహిళలకు మేలు**

**- వైసీపీ మేనిఫెస్టోలో కనిపించని డ్వాక్రా రుణమాఫీ- గొట్టిపాటి ఝాన్సీ**



పంగులూరు, మేజర్‌న్యూస్: అబద్ధాలతో డ్వాక్రా మహిళలను మోసం చేస్తున్న జగన్ కు మహిళలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అద్దంకి ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. చందలూరు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. చందలూరు చేసిన గొట్టిపాటి ఝాన్సీ కి గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా డ్వాక్రా రుణమాఫీ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్ ఎత్తేశారని. గత ఎన్నికల ముందు నవరత్నాల్లో భాగంగా వైఎస్సార్ ఆసరా పేరుతో డ్వాక్రా రుణమాఫీ పథకం ప్రకటించి గత ఐదేళ్లలో నాలుగు




విడతలుగా నామమాత్రంగానే చెల్లించారని,తాజాగా నిన్న ప్రకటించిన మేనిఫెస్టోలో డ్వాక్రా రుణమాఫీ మళ్లీ అమలుచేస్తామని చెప్పలేదని,అంటే గతంలో ప్రకటించిన నవరత్నాల్లో ఆసరా రత్నం రాలిపోయినట్టేనని రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 1.10 కోట్ల మంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి మోసం చేయడమేనని అన్నారు. వైసీపీ నేతలు డ్వాక్రా రుణమాఫీ చివరి విడత నిధుల విడుదలకు ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా మండలాలు, పురపాలక సంఘాల వారీగా డ్వాక్రా మహిళలతో సమావేశాలు నిర్వహించి రుణమాఫీ పై విస్తృత ప్రచారం చేసి మళ్లీ డ్వాక్రా రుణమాఫీ చేయబోతున్నామని హామీ కూడా చాలాచోట్ల ఇచ్చారని. పెద్ద ఎత్తున రుణాలు తీసుకోవాలని డ్వాక్రా మహిళలకు చెప్పి తీరా మేనిఫెస్టోలో చేతులెత్తేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**- టిడిపి హయాంలోనే డ్వాక్రా మహిళలకు మేలు**

2019కి ముందు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణానికి రూ.5 లక్షల వరకు సున్నా వడ్డీ రాయితీని అమలు చేసింది. జగన్ అధికారంలోకి వచ్చాక దాన్ని రూ.3లక్షలకు కుదించారు. మహిళల నెత్తిన రూ.90వేల కోట్ల అప్పుల కుప్ప గత ఎన్నికల ముందు పాదయాత్రలో డ్వాక్రామహిళల పై రూ.20వేల కోట్ల అప్పు ఉన్నట్టు ప్రచారం చేశారు. దీనికి అప్పటి టిడిపి ప్రభుత్వమే కారణమని జగన్ రెడ్డి చెప్పారని, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళల నెత్తిన రూ.90వేల కోట్ల అప్పు పెట్టిన జగన్ ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు, మహిళలందరూ వాస్తవాలను గ్రహించాలని కూటమి అభ్యర్థులకు పట్టం కట్టి మహిళా సాధికారత కోసం పాటుపడే టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని ఝాన్సీ కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటూరి గెలుపు లక్ష్యంగా ప్రొఫెషనల్స్ ప్రచారం

గుడ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దారకానిపాడు గ్రామం లో మేము సైతం- మన రాష్ట్రం కోసం ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వం కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదేళ్లుగా అంధకారంలో మగ్గుతున్న ఆంధ్ర రాష్ట్రంలో తిరిగి వెలుగులు నింపేందుకు మేము సైతం అంటున్న ప్రొఫెషనల్స్ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కు మద్దతుగా మేము సైతం-మన రాష్ట్రం కోసం అనే నినాదంతో కందుకూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా తెలుగు ప్రొఫెషనల్స్ విభాగం సభ్యులు దారకానిపాడు గ్రామంలో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ కందుకూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ పువ్వాడి మౌనిక, సభ్యులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొనటం జరిగింది.




# జగన్ మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరు

**- గొట్టిపాటి హర్షవర్ధన్**



అద్దంకి, మేజర్ న్యూస్: జగన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించడం లేదని గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. మేదరమెట్ల గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆయన కుమారుడు హర్షవర్ధన్ ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు మరచి విద్యుత్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్ ధరలు, చెత్త పన్ను వంటి వాటిపై పన్నులు పెంచి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. అప్పుల కోసం వేట తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రజల విశ్వసనీయత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై ఉందని అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే చంద్రబాబు లక్ష్యం అన్నారు. కేంద్ర సహకారంతో పోలవరం, అమరావతి రాజధాని నిర్మిస్తామన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కృష్ణ ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# లింగసముద్రంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ

**- టిడిపిలో చేరిన వాకమళ్లవారిపాలెం నేతలు**

**- వేమిరెడ్డి, ఇంటూరి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి**

లింగసముద్రం, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండల వైసీపీకి భారీ షాక్ తగిలింది. లింగసముద్రం పంచాయతీ వాకమకళ్లవారిపాలెం గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గం నాయకులు పెద్దఎత్తున అధికారపార్టీకి గుడ్ బై చెప్పి ఆదివారం టిడిపిలో చేరారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. రాబోయే



ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన వైసిపి ముఖ్యనేత ఉప్పతి బాబురెడ్డితో పాటు ఆయన ఆధ్వర్యంలో మునగాల నారపరెడ్డి, మన్నెం బసిరెడ్డి, అంబవరపు గోపాల్‌రెడ్డి, మన్నెం ఆదినారాయణరెడ్డి, కొరివి



ఆదినారాయణరెడ్డి, అంబవరపు లక్ష్మీనారాయణ, సిద్ధమూర్తి సుధాకర్, రామచంద్రయ్య, మన్నెం మాల్యాద్రి, మాలకొండయ్య కొరివి శ్రీనివాసులురెడ్డి, వెంకట్రాములు, పోకల కొండయ్య, అశోక్ కుమార్, మన్నెం వెంకటేశ్వర్లు, పుల్లయ్య, పంగా వెంకటనరసయ్య, బైరెడ్డి బ్రహ్మారెడ్డి, అంబవరపు మాలకొండయ్య సహా 30కి పైగా కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, త్వరలో మరికొన్ని కుటుంబాలు టిడిపిలో చేరబోతున్నాయని తెలిపారు.

# సూపర్ 6 పథకం గేమ్ ఛేంజర్: వేగేశన నరేంద్రవర్మ





బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మిత్రపక్ష కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్టణ ప్రాంతంలో గల13,17,18, 19, వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా వేగేశన నరేంద్ర వర్మ రాజుకి అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్ష పాలన రాబోతోందని, రాష్ట్రంలో విజనరీ పర్సన్ నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో బాపట్ల నియోజకవర్గం నుండి వేగేశన నరేంద్ర వర్మ అనే నేను మీ అందరి ఆధరాభిమానాలతో మీ అమూల్యమైన అతి పవిత్రమైన ఓటు ముద్రను వేసి గెలిపిస్తే, బాపట్లను అభివృద్ధి పదంలో నడిపిస్తానని, గెలిచిన అయిదేళ్ల మీ సేవకుడిగా పని చేస్తానని, ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ప్రసాధించాలని ప్రజలను అభ్యర్థించారు. గత అయిదేళ్ల వైసీపి పాలనలో అభివృద్ధి లేక సమస్యల సుడిగుండంలో చిక్కుకు పోయిందని మండిపడ్డారు. పారిశుధ్య లోపంతో దోమలు స్వైర విహహారం చేస్తూ అనేక రోగాలకు కారణమవుతున్నాయన్నారు.మంచి నీళ్ల, వీధిదీపాల నిర్వహణలో లోపాలను తాను గెలిచిన వెంటనే సరిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. దివ్యాంగులకు నెలకు ఆరువేల రూపాయల ఫెంక్షన్ తో పాటు,వృద్ధాప్య ఫెంక్షన్ ను నాలుగు వేలకు పెంచడమే కాకుండా, పద్దెనిమిదేళ్లు నిండిన మహిళల మొదలు యాభై తొమ్మిదేళ్ల వయస్సు గల మహిళల వరకూ ప్రతి నెలా పదిహేను వందల రూపాయలు అందించనున్నామని, అందుకు తెలుగుదేశం పార్టీ అన్ని ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు. సూపర్ 6 పథకం గేమ్ ఛేంజర్ అని అన్నారు. రైతులకు సంవత్సరానికి ఇరవై వేల రూపాయలు ఇవ్వడంతో పాటుగా, మహిళా మణులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన, లేదంటే నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి, చదువుకునే ప్రతి పిల్ల, పిల్లాడికి ఇంట్లో చదువుకునే ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి పదిహేను వేల రూపాయలు అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు చంద్రబాబు బంగారు బాటలు వేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సురక్షితం, సుభిక్షమైన పాలనను ప్రజలకు అందించడమే ధ్యేయంగా టీడీపి,బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. సంకీర్ణ ప్రభుత్వమే బడుగు, బలహీన,మైనారిటీల సంక్షేమ ప్రభుత్వమని కావున సైకిల్ గుర్తుపై ఓటేసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ అనే తనను ఎమ్మెల్యేగాను, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి అయిన తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని ఎంపీగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో టీడీపి,బీజేపీ నాయకులు,కార్యకర్తలు జనసేన నుండి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, బాపట్ల ఎంపీ అభ్యర్థి తేన్నేటి కృష్ణ ప్రసాద్ కుమార్తె తేన్నేటి రష్మీతో పాటు, కూటమి పార్టీల నుండి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మళ్లీ జగనన్నను సీఎంని చేసుకుందాం

### ఒంగోలు గడ్డపై వైసిపి జెండాను ఎగర వేయాలి

### అల్లూరులో బాలినేని ఎన్నికల ప్రచారం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలూరు గ్రామంలో మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి మన ఒంగోలు మన వాసన్నా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామా నాయకులు, కార్యకర్తలు బాలినేనికి సాదర స్వాగతం పలికారు. ఇంటింటా పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. నవరత్నా పథకాలను సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసన్నా మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్లలో జనరంజిక పాలన అందించారని కొనియాడారు. గ్రామ సచివాలయం వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచి ఉన్నాడు. ఇంటి వద్దకే అందిస్తున్న సంక్షేక పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి మాత్రమే అని అన్నారు. సంక్షేకం అభివృద్ధి రెండు కళ్ళుగా వాళ్లేనా అందిస్తుందని తెలిపారు. ఒంగోలులో ఐదేళ్లు ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా టిడిపి నేతలు ఎన్నో కుట్రలు పండిన నగరంలో 25వేల ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నా పథకాలను గురించి వివరిస్తూ అలాగే సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వాసన్నా అభిమానులు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో 100 రజక కుటుంబాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు పట్టణానికి రజక సంఘం నాయకులు సుమారు 100కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన రజక సంఘం నాయకులు నరసాపురం లక్ష్మిరంగయ్య, చలిజాముల ఖాదరయ్య, తిమ్మనపల్లె గురువయ్య, తురిమెళ్ళ సురేష్, కొమరోలు శ్రీనివాసులు, మోక్షగుండం అంకయ్య, దద్దనాల పెద్ద గురువయ్య, అలసందలపల్లె రామాంజనేయులు, తూర్పునాటి గోపాల్, పుల్లలచెరువు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల నాగసత్య విస్తృత ఎన్నికల ప్రచారం

### - దామచర్ల, మాగుంటను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: దామచర్ల నాగసత్యలత విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పకలరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే పెన్షన్ 4000 చేస్తామని అలాగే వికలాంగులకు వితంతువులకు అందరికీ పెన్షన్ కల్పిస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూమే 13వ తేదీ జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పట్టపు యోహాను, నాంచార్లు వంగివరపుఏసమ్మ, పట్టపు అనిల్ నాగమణి, మాధవి, అభ్యర్థి కుమార్తె అనిషా లక్ష్మి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి బంధువులు సంధ్య ,సుధా, కీర్తి, ఆత్మకూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం కూటమి అభ్యర్థులను గెలిపించండి:అనగాని




రేపల్లె మేజర్ న్యూస్: అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్య ప్రసాద్ కోరారు. ఆదివారం రేపల్లె మండలం మొలగుంట గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ జగన్ రెడ్డి మోసపు అబద్దాలతో అధికారం చేపట్టి రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి నెట్టారని ఆరోపించారు. రాష్ట్ర పురోగతి సాధించాలంటే చంద్రబాబు నాయుడు చాలా అవసరం అన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకురావడానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కొత్త కొత్త డ్రామాలతో జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నారని ఆ డ్రామాలను ప్రజలు నమ్మవద్దన్నారు. టిడిపి ప్రభుత్వంలో తప్పితే జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క రహదారి కూడా నిర్మించలేదని ఆరోపించారు .రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పైన దాడులకు తెగపడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి కృష్ణ ప్రసాద్, రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, రేపల్లె మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల, మాగుంటను అఖండ మెజార్టీతో గెలిపించండి

### 16వ డివిజన్‌లో కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : దామచర్ల నాగసత్యలత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఒంగోలు నగరం- 16వ డివిజన్‌లోని అగ్రహారం ఏరియా, దత్తాత్రేయ కాలని, అరవకాలనీ, కొత్త పట్నం మండలంలోని కొత్తపట్నం, రెడ్డిపాలెం, యస్‌టీ కాలనీలల్లో పర్యటించారు. ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మేల్యే కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో దామచర్ల నాగసత్య లతమ్మలతో పాటు సోదరి మాధవి, కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి, మాగుంట శ్రీని వాసులురెడ్డి కుటుంబ సభ్యులు, టిడిపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యద్దనపూడి వైసీపీకి భారీ షాక్

- గన్నవరం వైసీపీ జడ్పిటిసి టిడిపిలో చేరిక
- ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న యద్దనపూడి మండల జడ్పిటిసి చుండి లక్ష్మీనారాయణమ్మ
- తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి
- ఆమెతోపాటు అనుచరులు 50 కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక
- అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు వైసీపీని వీడి టిడిపిలో చేరాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపు



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు వైసిపికి భారీ షాక్ తగిలింది. ఇప్పటికే నియోజకవర్గంలో వైసీపీకి చెందిన పలువురు నేతలు కార్యకర్తలు ఒక్కొక్కరు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా ఆదివారం యద్దనపూడి మండలానికి చెందిన వైసిపి జడ్పిటిసి చుండి లక్ష్మీనారాయణమ్మ ప్రజా కూటమి అభ్యర్థి,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమెకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఆమెతోపాటు గన్నవరం చెందినఅనుచరులు వైసీపీ నేతలు 50 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దృష్ట్యా స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదన్నారు. ప్రజలకు సేవ చేయాలను తలంపుతో నా కొందరు పోటీ చేశారు కానీ 2 న్నర ఏళ్ళ కాలంగా ప్రభుత్వం స్థానిక సంస్థలను పట్టించుకోకపోవడం వల్ల నిర్వీర్యమైపోయాయి. ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతిని చిన్నచూపు చూసి నిధులు విడుదల చేయకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అమరావతిలో నివాసం ఏర్పాటు చేస్తామని మాయ మాటలు చెప్పి రాజధాని లేకుండా నిర్మాణాన్ని గాలికి వదిలేసారన్నారు. పోలవరం ప్రాజెక్టు చివరి దశలో ఉంటే 20 శాతం పనులు పూర్తి చేయలేక చేతులెత్తేశారన్నారు. ప్రాజెక్టులల్లో పుష్కలంగా నీళ్లు ఉన్న పంట పొలాలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను నిండా ముంచిందన్నారు. మట్టి అమ్ముకోవడం, ఇసుక అమ్ముకోవడం , మద్యం అమ్ముకోవడం కోసం ముఖ్యమంత్రి అధికారాన్ని ఉపయోగించుకొని పాలన సాగిస్తున్నారన్నారు.ఇలాంటి ముఖ్యమంత్రిని గద్దె దించాలన్నారు.స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి అభివృద్ధిని నిలిపివేశారని మండిపడ్డారు. అభివృద్ధి లేక ఐదేళ్లుగా రాష్ట్రం అంధకారంలో ముగ్గుతుందన్నారు.

**చేరికలు ఇలా...**

యద్దనపూడి మండలం జడ్పిటిసి చుండి లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో గన్నవరం చెందిన వైసీపీ నేతలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో చుండి ఫణి కుమార్, చుండి మురళీకృష్ణ, కొల్లా రామయ్య, పల్లె పోగు సీమో ను, పెరిచేరాల వీర రాఘవయ్య, షేక్ జాన్ సైదా, పఠాన్ బా జీ, షేక్ చాంద్ బాషా, పల్లె పోగు నాగయ్య, కాకాని మరియబాబు, పెరిచెరల మల్లేశ్వరరావు, కంభంపాటి మో షే, పల్లె పోగు కోటేశ్వరరావు, పులి సునీల్, సోమేపల్లి సునీల్, కాకాని వెంకట సుబ్బయ్య లు తెలుగుదేశం పార్టీలో చేరారు.వారిని ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.

**కోనంకి....**

కోనంకి గ్రామానికి చెందిన వైసిపి నేత కొర్రపాటి శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.మార్టూరు గ్రామానికి చెందిన దగ్గుబాటి వీరయ్య ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

**మార్టూరు కిషోర్....**

మార్టూరు కిషోర్ కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెదేపాలో చేరారు. వారిలో ప్రతాప్ అంజి, దార్ల తిరుపాలు, దార్ల రమేష్, దార్ల శ్రీను, పెడాల బిక్షాలు,పెడాల సత్తయ్య, పెడాల వెంకయ్య, పెడాల బుజ్జయ్య, పెడాల సత్యం, పెడాల శివ, పెడాల గురవయ్య, పెడాల బుజ్జి, పెడాల అంకమ్మ, పెడాల తిరుపతమ్మ, పెడాల కోటమ్మ, పెడాల ఇజ్రాయిల్, పెడాల నాగేంద్రం, దార్ల గురవమ్మ తదితరులు ఉన్నారు. వీరి వెంట ఆవుల తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## దళితులను గుర్తించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఖజీపాలెం మండే వారిపాలెం గ్రామం లో దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు గా చేసే అంశాన్ని మేనిఫెస్టో లో పెట్టిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మరియు దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు గా చేసే అంశాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి బలం గా చేర్చిన పి.వి సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.500 పైగా జనాభా కలిగిన దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు గా చేయాలని దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు గా చేయడం వల్ల మనం పొందే హక్కులు లాభాల గురించి ప్రజల్లో కి బలం గా తీసుకు వెళ్ళడం లో పివి సునీల్ కుమార్ ఆయన టీం ( %ూ×వీ% )చాలా కష్టపడ్డారు. అందుకు గాను ఖజీపాలెం సర్పంచ్ అనూష ప్రసన్న రాజు మరియు %ూఱఎ% కన్వీనర్ మండే ఇమ్మానుయెల్.అంబేద్కర్ యూత్ మండే వారి పాలెం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దళితులందరూ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ సమక్షంలో 10 కుటుంబాలు చేరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ నివాసంలో వారి సమక్షంలో మద్దిపాడు మండలం అన్నంగి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు తేళ్ళ ప్రసాద్, సమూయేలు, బాబురావు, మున్నంగి ప్రసాద్, తేళ్ళ కిషోర్, గడ్డ రామయ్య, గద్దల జస్వంత్ వైసీపీ నుండి టీడీపీలోకి చేరారు. వారికీ టిడిపి కండువా కప్పి బి.ఎన్.విజయ్ కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తేనేటి శిరీష, మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మండవ గోపీచంద్, శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నరిపెద్ది అనిల్, కొమ్మాలపాటి సుబ్బారావు, అన్నబత్తిన శ్రీను, శివ, శ్రీను, సురేష్, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో బిఎన్ సోదరుడు అనీల్ కుమార్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దిపాడు గ్రామంలో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల కూటమి శాసనసభ్య అభ్యర్థి బి. ఎన్.విజయ్ కుమార్ సోదరుడు బి.అనిల్ కుమార్ హాజరయ్యారు. అనిల్ కుమార్‌కి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు పూలతో అఖండ స్వాగతంపలికారు. తదుపరి అనిల్ కుమార్ గ్రామములో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల లబ్ది గురించి, మేలు గురించి వినయ పూర్వకంగా వివరిస్తూ, ప్రస్తుత పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ రాష్టానికి ఎంత అవసరమో ప్రజలకు తెలియజేశారు. గతంలో తన సోదరుడు, ప్రస్తుతం కూటమి అభ్యర్థి అయిన బి.ఎన్.విజయ్ కుమార్, ప్రజలందరికీ అందించినటువంటి సహకారాన్ని చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ ప్రజలు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి బి.ఎన్.విజయ్ కుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తద్వారా రాష్ట్రాన్ని అంధకారంలో నుంచి బయటికి తీసుకురావాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. అక్కడ చంద్రబాబు విజయం గ్యారెంటీ, ఇక్కడ బి.ఎన్. విజయ్ కుమార్ విజయం తథ్యం అని, బాబు ప్రమాణస్వీకారం చేయగానే ఇచ్చిన హామీలు నెరవేరుస్తారు అనేది ఖాయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, అడక స్వాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల రఘుబాబు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, నవులూరి శివకృష్ణ, పాటిబండ్ల చెంచయ్య శుద్ధపల్లి అనిల్,వేల్పుల నాగరాజు, ఎర్రగర్ల చైతన్య, దొడ్డవరప్పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ముల్లూరి మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళామణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: కందుకూరు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కనిగిరి వైసీపి ఎమ్యెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు ఎన్నికల తీరుపై చర్చించారు.

## యువతను మోసం చేసిన జగన్: గోరంట్ల రవి కుమార్

దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి ఏడాది జాబ్ క్యాలెండరు, మెగా డి.ఎస్.సి అని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి జగన్ అధికారం చేపట్టిన తర్వాత యువతను మోసం చేశాడని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ అన్నారు. మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావుతో కలసి రవికుమార్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని 16 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ ఫీజు రీయింబర్స్మెంట్లు అందించింది. కానీ ప్రస్తుతం ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 8 లక్షల మందికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడానికి కష్టపడిపోతుంది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఉంది. ఈ సమయంలో టీడీపీ ప్రభుత్వం సుమారు 4,000 మందికి పైగా విద్యార్థులను అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా విదేశీ చదువులను అందించింది. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరికీ విదేశీ విద్య అందించకపోవడమే కాకుండా ఆ పథకాన్ని రద్దు చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మూడు బిజినెస్ సమ్మిట్ల ద్వారా 5,13,000 ఉద్యోగాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి



వచ్చిన తరువాత ఒక్క బిజినెస్ సమ్మిట్ ద్వారా కేవలం 9,150 ఉద్యోగాలు మాత్రమే ఇవ్వగలిగారు.

చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు రూ.5 లక్షల వరకు వడ్డీలేని డ్వాక్రా రుణాలు ఇచ్చారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రుణాలను కేవలం రూ.3 లక్షలకు కుదించారు. చంద్రబాబు నాయుడు అంగన్వాడీల జీతాలను రూ.6300లకు పెంచారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వారి జీతాల పెంపుకు హామీ ఇచ్చి కేవలం కేవలం రూ. 1,000 మాత్రమే పెంచారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలను రూ.4 లక్షల వరకు అందించారు. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేషన్ లోన్స్ ను ఇవ్వడం పూర్తిగా ఆపేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్న క్యాంటీన్ల ద్వారా సుమారు 7.25 కోట్ల మందికి భోజనం అందించి వారి ఆకలి తీర్చింది. అలాంటి అన్న క్యాంటీన్లను జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నిర్దాక్ష్యణ్యంగా మూసేయించించారు.

చంద్రబాబు నాయుడు ఆదరణ పథకం కింద 4.26 లక్షల మందికి ఆధునిక ఉపకరణాలను పంపిణీ చేశారు. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పథకాన్ని రద్దు చేశారు. టీడీపీ రాష్ట్ర బడ్జెట్లో 19.5% ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు చేసింది. జగన్ రెడ్డి మాత్రం 'విధ్వంసక పాలనలో రాష్ట్ర బడ్జెట్లో 15.80శాతం ఖర్చు చేసింది. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని 98,902 మంది నూతన వధూవరులకు రూ.50వేలు చొప్పున అందించారు. అయితే జగన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కేవలం 56,194 మందికి మాత్రమే సాయం చేశారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు రాష్ట్ర బడ్జెట్లో రూ.1523 కోట్లలతో దాదాపు 2.5 లక్షల మందికి ఆశ్రయం కల్పించారు. కానీ వైసీపీ మాత్రం కేవలం రూ.129 కోట్లను మాత్రంమే ఖర్చు చేసింది. దీంతో కేవలం 70,902 మందికి లబ్ధి చేకూర్చింది. టీడీపీ ప్రభుత్వం ప్రజల కోసం 12 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి ఇస్తుంటే, ఇళ్లు ఇస్తామని పెద్ద ఎత్తున హామీ ఇచ్చిన జగన్ కేవలం 5 లక్షల అగ్గిపెట్టెల ఇళ్లు మాత్రమే నిర్మించారాని గోరంట్ల రవికుమార్ అన్నారు.

## ముత్తుములకి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మద్దతు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తమ సంపూర్ణ మద్దతు తెలియచేసింది. ఆదివారం మధ్యాహ్నం గిద్దలూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్క బీసీ సోదరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమం



తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో అనేకమంది బీసీ సోదరులపై దాడులు దౌర్జన్యాలు తప్ప సంక్షేమం ఎక్కడా జరగలేదన్నారు. బీసీలకు వెన్నుపోటు పొడిచిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బీసీ సోదరులంతా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, డాక్టర్ జె.వి.నారాయణ, బిల్లా రమేష్, అవులమంద శ్రీనివాసులు, వేములపాటి చంటి, విశ్వబ్రాహ్మణ సేవ సంఘం బంగారు శ్రీనివాస ఆచారి, అలసందలపల్లి రామాంజనేయులు, చిలకల రమణ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## 30 కుటుంబాలు వైసీసీలో చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ 18వార్డు సొసైటీ కాలనిలో అంబవరం శ్రీకాంత్ రెడ్డి, గోవింద్ యాదవ్, సూరేపల్లి కన్న ఆధ్వర్యంలో 30కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్సిపిలోకి చేరడం జరిగింది వారికి గౌరవ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున బావమరిది డా.అశోక్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాగరంగా ఆహ్వానించారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అందరూ ఏకతాటి మీద నడిచి వైఎస్ఆర్సిపి గెలుపుకు పనిచేయుదురు అని తెలియ చేశారు. చేరిన వారిలో



కొత్తకోట.తిరుపాలు, బొంతా నడిపిరంగయ్య, బొంతా పెద్దరంగయ్య, నన్నెబోయిన అల్లూరయ్య, తోటకూరి శేఖర్, తోటకురి చిన్న శేఖర్, గద్దల ప్రభాకర్, గద్దల రంగయ్య, పాదిలి కేశాలు, యడవల్లి నారాయణ, వేములపాటి నాగేశ్వరరావు, షేక్ బాషా, షేక్ రహంతుల్ల, పందనబోయిన తిమ్మయ్య, రాగం కృష్ణ, కోడే వెంకటేశ్వర్లు, మహేష్, రాజశేఖర్ తదితరులు చేరారు. గురువయ్య, షేక్ గఫూర్, రామకృష్ణ, మహేష్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే సైకిల్ గుర్తుపై ఓటేయ్యండి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని మాగుంట చందనా రెడ్డి, ముత్తుముల పుష్పలీల ప్రజలను అభ్యర్థించారు.



ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, సంజీవరాయుని పేట గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి, గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్‌కు చల్లారెడ్డిపాలెం యువత మద్దతు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డి పాలెం గ్రామం యువకులు చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ని కలిసి



వారికీ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులి గోపి, గోపిదాసు సుబ్బు, వెంకట సాయి, వెంకట సుబ్బారావు, పిట్టు వేంకటేశ్వర్లు, గవిని వెంకట్రావు, సీతయ్య, గొల్లప్రోలు కళ్యాణ్, పులి వాసు, వాకా వెంకన్న, మద్దిన గోపి, గోపి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రకు శాలివాహనలు మద్దతు

కనిగిరి, మేజర్‌న్యూస్: పదవి ఉన్నా లేకపోయినా కుటుంబానికంటే కూడా కనిగిరి ప్రజలకే ఎక్కువ సమయం కేటాయించి ఎన్నో మంచి పనులు చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నియోజకవర్గ శాలివాహన సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో నియోజకవర్గస్థాయి శాలివాహన సంఘ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. యలవర్తి వెంకట్రావు, దగ్గుపాటి మహాలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ శాలివాహన సంఘ నాయకులు మాట్లాడుతూ బీసీలకు అన్ని రకాలుగా వెన్నంటి ఉన్న తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. అలాగే స్థానిక తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గతంలో ఆయన శాసనసభ్యులుగా పని చేసిన సమయంలో కనిగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశారని, అధికారంలో లేకపోయినా కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్న కాంటీన్, ఉచిత వైద్య శిబిరాలు, పేదలకు తోపుడు బండ్లు అందజేసి అండగా ఉన్నారు. అభివృద్ధి చేసే నాయకుడు ఉగ్రనరసింహారెడ్డికే తమ ఓటు అని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఉందన్నారు.



ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవకుడుగా ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడతానని తనను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. అండగా వుండి గెలిపిస్తే శాలివాహనులకు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాలివాహన సంఘ నాయకులు యలవర్తి బాల నారాయణ, అద్దంకి సుబ్బారావు, యలవర్తి పూర్ణచంద్రరావు, ఆముదాల పల్లి గంగాధర్, అద్దంకి నారాయణ, బీసీ సంఘాల నాయకులు పల్లా మాలకొండలరావ్, చింతలపూడి వాసుదేవరావు, నియోజకవర్గ పరిధిలోని శాలివాహన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బొత్స ఝాన్సీని కలిసిన కదిరి పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి మాజీ జడ్పీ చైర్మన్, విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని కదిరి బాబు రావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం విశాఖ నగరంలో బొత్స ఝాన్సీ క్యాంపు కార్యాలయంలో కలిసి



ఎన్నికల ప్రచారం అదేవిధంగా పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారధి వెంట యం.రామిరెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

## ఆదిముట్లపల్లెలో పుష్పలీల ఇంటింటి ప్రచారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉయ్యాలవాడ పంచాయతీలో గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల ఆదివారం సాయంత్రం ఇంటింటికి తిరిగి టీడీపీ,



జనసేన, బీజేపీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్ రెడ్డి కి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాస రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగీరథ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మండలంలోని వెంగముక్కపాలెం గ్రామంలో భగీరథ కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సింగవరపు చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వారి తండ్రి పేరు మీద స్థాపించిన సింగవరపు కోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆదివారం ఉచిత వాటర్ ప్లాంట్‌ను ట్రస్ట్ కోశాధికారి చెన్నారెడ్డి





శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంగముక్కపాలెం మాజీ సొసైటీ ప్రెసిడెంట్ భీమనాథం, వెంకటేశ్వర రెడ్డి, పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఐ.వెంకట స్వామిరెడ్డి, వలేటి తిరుపతిస్వామి, దాసరి యేసు, జమ్మలమడుగు సుబ్బారావు, వేజండ్ల అజయ్, తేళ్ల సుమన్, వెంగముక్కపాలెం ప్రజలు, భగీరథ ఫ్యాక్టరీ మేనేజర్ కాకని హరిబాబు, ఫ్యాక్టరీ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేశారు.

## 10 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

కొండపి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాయని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి నివాసంలో ఆదివారం కొండపికి చెందిన 10 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కూటమి అభ్యర్థి స్వామి పార్టీ కండవాలు కప్పి ఆహ్వానిస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో రాజవరపు సుబ్బయ్య, ఆవుల శీన, వరిగ శ్రీదేవితోపాటు వారికి చెందిన



పది కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఆదరించారని, నిన్న జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో లోపాల పుట్టాలని స్వామి ఆరోపించారు. మే 13న జరిగే ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి నీ, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని గెలిపించాలని స్వామి కోరారు.

## చిన్నారులను ఆశీర్వదించిన గురజాల

పామూరు, మేజర్‌న్యూస్: నందిపేట్ పట్టణంలోని కొత్తూరు రోడ్‌లోని పద్మశాల కళ్యాణ మండపంలో ఆరేపల్లి ప్రవీణ్, లతికల కుమారుడు



శివకుమార్, కుమార్తె తేజస్వినిల నూతన వస్త్రాలంకరణ మహోత్సవంలో శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి కుటుంబ సభ్యులతో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురజాల శ్రీనివాసులు ప్రజాపతి, సతీమణి మహాలక్ష్మి, కుమార్తె హేమలత పాల్గొన్నారు.

## ఆమోద గిరి పట్నం దేవాంగ సేనాధిపతులను కలిసిన కరణం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయతీ ఆమోదగిరి పట్నంలో గ్రామ దేవాంగ సేనాధిపతుల ఆహ్వానం మేరకు సమావేశంలో చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేనాధిపతులు ఏరాసు కోటేశ్వరరావు, గుంటూరు మధుసూదన్ రావు, బండారు నాగేంద్రం, బొడ్డు వెంకటేశ్వర్లు, పన్నెం ప్రభాకర్ రావు,



కర్ణ నాగేశ్వరరావు, పన్నేం రామాంజనేయులు, లేళ్ల శ్రీధర్, బట్ట శీను, బట్ట వెంకట సుబ్బారావు, బట్ట రాంబాబు, దంతం హనుమంతరావు, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, పృధ్వి చంద్రమోహన్, కర్ణ లక్ష్మరావు, బిరక పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## 'సైకిల్‌కు సై' అన్న చేవూరి వెంకట రమణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపాలెం పంచాయతీ వినాయకపురం ఎస్‌టీ కాలనీ వైసీపీ పార్టీకి చెందిన గ్రామస్తులు చేవూరి వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యను మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికీ కొండయ్య పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, సంజీవ్, గోపి, దుర్గ, అంకుల్, నాగమణి, సంధ్య, బాలకోటయ్య, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముండ్లపాడు ఎన్నికల ప్రచారంలో నాగార్జున రెడ్డి కుటుంబ సభ్యులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో ఆదివారం ఉదయం గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి



సతీమణి కల్పన రెడ్డి, సోదరిలు పద్మ, అరుణ ఇంటింటికి తిరిగి వైసీపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాగార్జున రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల వైసీపీ నాయకులు, ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండారు నొవెల్, ముండ్లపాడు పంచాయతీ నాయకులు సుబ్బారావు, పులి రామకృష్ణారెడ్డి, మహిళ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సురేష్‌కి ఓటు వేయండి...లౌకిక తత్వాన్ని గెలిపించండి

కొండపి, మేజర్‌న్యూస్: మతోన్మాదంతో దేశ ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్న భాజపాకు మద్దతు పలికే పార్టీలను ఓడించాలని కొండపి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిమూలపు సురేష్‌కి ఓటు వేసి గెలిపించాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త, చింతల ఎక్స్‌పోర్ట్స్ అధినేత చింతల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం కొండపి బీసీ కాలనీ చర్చిలో ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతలతో కలిసి పాస్టర్ సాల్మన్ రాజు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దేశంలో భాజపా పాలన లో జరుగుతున్న దాడులను ఖండించారు.



అలాంటి పార్టీ మద్దతు దారులను ఓడించాలని పిలుపునిచ్చారు. సర్వమానవ, సర్వ మత సమానత్వానికి కట్టుబడి వున్న వైసీపీ అభ్యర్థి సురేష్‌ని గెలిపించాలని కోరారు. తాను ఏ మతానికి, కులానికి వ్యతిరేకం కాదని చెప్పారు. ఆయనకు తెలిసింది. సేవ చేయడం ఒకటేనన్నారు. ఎన్నో ఆలయాలు, ప్రార్ధన మందిరాల కు కొన్ని కోట్ల రూపాయల విలువైన గ్రానైట్ బండలను ఉచితంగా దానం చేశాను అన్నారు. ఎనాడు ఏ పార్టీకి మద్ధతు మాట్లాడని చింతల ఈ రోజు ఆదిమూలపు మంచి తనం వల్ల ఇలా చెప్పాను అని అన్నారు. కనీసం మంత్రికి ఆయనకి సరైన పరిచయం కూడా లేదని చెప్పారు. అయ్యిన్నప్పటికి సురేష్ మంచితనం తనను ఆకటుకుందని, అందుకే ఆయనకు ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని అభ్యర్ధించారు. మీకు ఇష్టం ఉంటేనే ఓటు వేయాలని సూచించారు. లేకుంటే బలవంతం ఏమి లేదన్నారు. కార్యక్రమంలో ఆయనను చర్చి పాస్టర్‌తో కలిసి స్థానికులు శాలువా, పూలమాలతో సత్కరించారు.

## ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు







పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి శాసనసభ్యులు , అద్దంకి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో పలు మండలాల నుండి ప్రజలు నాయకులు తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి అని నమ్మి, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు సంఘీభావం తెలుపుతున్నారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసిపి నుండి పలువురు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరికీ ఎమ్మెల్యే రవికుమార్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తిమ్మనపాలెం గ్రామానికి చెందిన 15 వైసిపి కుటుంబాలు సాధినేని శ్రీహరిబాబు ,సోమేపల్లి వెంకటేశ్వర్లు,అన్నంగి కుమార్,అన్నంగి నాగయ్య,మందా నాగేశ్వరరావు ,మందా కోటయ్య,ఆలూరి అశోక్ ,కోడూరు ప్రవీణ్,అన్నంగి అంజయ్య,అన్నంగి సుబ్బారావు ,మందా ఏసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

**అద్దంకి నుండి** : అద్దంకి మండలం రామాయపాలెం గ్రామానికి చెందిన వైసిపి నేత వేములపాటి రాజశేఖర్ రెడ్డి మరియు వేములపాటి చెంచు రెడ్డి, వేములపాటి పుల్లారెడ్డి, అద్దంకి ఏడుకొండలు, గొట్టం గురునాధరావు నాగుబాము అబ్రహం, నాగుబాము ఏసోబు,రావులపల్లి అంకమ్మ, శివయ్య 20 కుటుంబాలు వైసిపిని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే గొట్టిపాటి పార్టీలోకి ఆహ్వానించారు .

అద్దంకి మండలం విప్పర్లవారి పాలెం గ్రామ సర్పంచ్ బొనిగల శాంతమ్మ కుమారుడు విజయబాబు మరియు మోషే భూసాల వెంకటేశ్వర్లు ప్రభాకర్ రావు జ్యోతి ఆదినారాయణ శేషయ్య బ్రహ్మయ్య వెంకటేశ్వర్లు ఎలీజా తుని బాబురావు అంజయ్య,చిరంజీవి,మాలతి ప్రేమ్ కుమార్,డేవిడ్ రవికుమార్,అంజయ్య ఏడుకొండలు,గోపి,కట్ట తేజ మరియు 50 కుటుంబాలు వైసీపీని వీడి జొన్నతాళిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు . వారందరికీ ఎమ్మెల్యే రవికుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## దైవజనులను కలిసిన ఆమంచి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేటపంచాయతీ పరిధిలోని మంకెనవారి పాలెం గ్రామంలో గల ఇమ్మానుయేలు లూథరన్ దేవాలయంలో చీరాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమంచి కృష్ణమోహన్ ఆదివారం ఉదయం రావడం జరిగింది. ఈ సందర్భంగా దైవ సేవకులు, మాజీ బిషప్ అన్నలదాసు భాస్కర రావుచే ప్రార్ధనలు చేయించుకుని సంఘ పెద్దలతో కలిసి మాటలాడడం జరిగినది.



## ఎర్రగుడిపాడులో 1001 అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

**– అదుపులో ఎర్రగుడిపాడువాసి గంగిరేకుల వెంకట్రావు**

**– ఇంకా ఎవరైనా ఉన్నారా అనే దానిపై విచారణ కొనసాగించాల్సి ఉంది**

**– విలేకర్ల సమావేశంలో సెబ్ అధికారులు**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఊరి బయట పొలాల మధ్య షెడ్‌లో దాచిఉంచిన అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, షెడ్డు వద్ద ఉన్న వ్యక్తిని అరెష్టు చేసిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని ఎర్రగుడిపాడు ఊరి బయట పొలాలల్లో జరిగింది. షెడ్డు వద్ద ఉన్న ఎర్రగుడిపాడు వాసి గంగిరేకల వెంకట్రావును అదుపులోకి తీసుకొని, అక్రమ మద్యం బాటిళ్లును స్వాధీనం చేసుకొని వారిని కోర్టుకు హాజరుపరస్తున్నట్లు సెబ్ అదికారులు తెలిపారు. ఆదివారం రాత్రి చీమకుర్తి పట్టణంలోని సెబ్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. వివరాలు చీమకుర్తి మండలంలోని ఎర్రగుడిపాడు గ్రామంలోని ఊరి బయట పొలాలు మధ్య ఉన్న షెడ్డులో అక్రమంగా నిల్వఉంచిన 12 బ్యాగ్స్‌లో 1001 మధ్యం క్వార్టర్స్ బాటిళ్ళును, వాటి విలువ షుమారు రూ.26,026లు ఉండవచ్చునని, షెడ్డు వద్ద ఉన్న ఎర్రగుడిపాడు వాసి గంగిరేకుల వెంకట్రావును అరెష్టు చేయటం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా ఉన్నారా అనే



విషయంపై వివరాలు సేకరిస్తున్నామని, విచారణ కొనసాగుతుందని విలేకర్ల సమావేశంలో తెలిపారు. విలేకర్ల సమావేశంలో చీమకుర్తి సెబ్ స్టేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టరు ఇ.మరయ్య బాబు, జెడీ టీం ఇన్‌స్పెక్టరు వంశీధర్, చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు, ఇ.యస్.ఐ.యం.వినీత్ రెడ్డి, ఇహెచ్‌సి షేక్ యూసిఫ్, ఇ.సి.,లు రామిరెడ్డి, ఎస్.రామచంద్ర, బి.సురేష్, ఎన్.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## వైకాపా అభ్యర్థి అన్నా గెలుపు కోసం కోడలు, కూతురు ప్రచారం

పొదిలి, మేజర్ న్యూస్: మార్కాపురం నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరుతూ కోడలు అన్నా అనుషా, కూతురు సౌజన్యలు పొదిలి 20 వార్డులో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఎంపిగా చెవిరెడ్డి భాస్కరెడ్డిని, ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సాయి రాజేశ్వరరావు, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, నాయకులు భూమా రమేష్,సత్యం, కొత్తూరు శ్రీను, రవి, శేవూరి భాబు, సాని కొమ్ము ప్రత్యూష రెడ్డి, నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ, మాజీ ఎంపిటిసి షేక్గౌసియాబేగం, దుగ్గెంపూడి జ్యోతి,మెట్టు రవణమ్మ,తాతా లక్ష్మి సింధూరి, తాతా హరిత,తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ, దేవిరెడ్డి రూపా దేవి , వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ, ఉడుముల రమణమ్మ, పద్మ,దోర్నాల మౌనిక, లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి మన కందుల ప్రచారంలో విఘ్నేష్ రెడ్డి

పొదిలి రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని నందిపాలెం గ్రామంలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేశ్వర్ రెడ్డి ఆదివారం



నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం అభ్యర్థిగా తన తండ్రి కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి 200 మంది వైసీపీలో చేరిక

### వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు

పొదిలి, మేజర్ న్యూస్ : ఒంగోలు వైకాపా ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సమక్షంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది టిడిపి నుంచి వైకా పా లో చేరారు. ఆదివారం స్థానిక శ్రావణి ఎస్టేట్లో పార్టీలోకి కండువా కప్పి సాదరంగా ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు లు ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, మార్కాపురం మార్కెట్ చైర్మన్ షంషీర్ అలీ బేగ్,వైకాపా రాష్ట్ర కార్యదర్శి



సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పి ఎల్ పి యాదవ్ ,మండల, పట్న కన్వీనర్లు దుర్గంపూడి శ్రీనివాస్ రెడ్డి, షేక్ నూర్జాన్ బేగం, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి శ్రీను, ఫస్ట్ క్లాస్ కాంట్రాక్టర్ కళ్ళం సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య నాయకులు తాతా సత్యనారాయణ, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు, నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు. గౌస్, రుక్కాని, రఫీ వర్గీలు టిడిపి నుంచి వైకాపాలో చేరారు.

## కందులకు బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మీర్జా పేట, గొల్లపల్లి, రోలుగంపాడు, నాగేళ్ల ముడుపు, చెన్నారెడ్డిపల్లి, తర్లుపాడు, కలుజువ్వలపాడు, రాగసముద్రం గ్రామాలలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు మార్కాపురం నియోజకవర్గం తెలుగుదేశం కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డికి, మహిళలు హారతులు ఇచ్చి, గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసి సూపర్ సిక్స్ పథకాలను, ఆయన రెండు దశాబ్దాల పాటు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. దీంతో స్పందించిన గ్రామ గ్రామాన ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేసి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఏమాత్రం యాదమరిచిన రాష్ట్ర భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన తప్పిదాలను నెమరు వేసుకొని వైయస్సార్ ప్రభుత్వానికి చర్మ గీతం పాడాలని ఆయన హితవు పలికారు. మార్కాపురం నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప మరి ఏమి కనిపించడం లేదని ఆయన ఎద్దేవ చేశారు. ప్యాకేజీలు తీసుకొని మాట్లాడిన నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి, కందులు నారాయణరెడ్డికి సైకిల్ గుర్తుపై వేసి



అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, కంచర్ల కాశయ్య, మాజీ మండల అధ్యక్షులు పులి వేముల ఏసుదాసు, గోపీనాథ్ చౌదరి, రోశప్ప నాయుడు, నరసింహులు, కె.కుందురు కాశిరెడ్డి, వెంకట్ రెడ్డి, రంగారెడ్డి, మేకలవెంకట్ యాదవ్, గౌతకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్ద కాశయ్య, యాదవ్, కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, గోసు వెంకటేశ్వర్లు, వెన్న వెంకట్ రెడ్డి, బిజెపి గాయం లక్ష్మిరెడ్డి, చేతుల శ్రీనివాసులు, ఎస్.కె.మహబూబ్బాషా, ఎస్.కె ఖాసీం వలీ, ఎస్.కె.ఖాదర్ బాషా, ఎస్కె అప్రోజ్మ, నంబుల లక్ష్మయ్య, బాలకోటయ్య, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా వైఎస్సార్సీపీ మేనిఫెస్టో

దొనకొండ, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచే విధంగా వైఎస్ఆర్సిపి మేనిఫెస్టో ఉందని దర్శి నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. దొనకొండ మండలంలోని సంగాపురం మంగినపూడి గ్రామపంచాయతీలో ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి ఓటు వేస్తే మరల ఐదేళ్లపాటు సంక్షేమ పథకాలు మీ ఇంటి వద్దకే వస్తాయన్నారు రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అందరికీ అనుకూలంగా ఉండే మేనిఫెస్టోను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విడుదల చేశారన్నారు. అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే మనిషి కాదని చేయగలిగినవే చెప్తాడు అన్నారు గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99శాతం అమలు



చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎప్పుడు ప్రజాసేవకే అంకితమైన బూచేపల్లి కుటుంబం నుంచి పోటీ చేస్తున్న తనను ఆదరించి ఆశీర్వదిస్తే దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపిస్తా అన్నారు. దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా నన్ను ఒంగోలు ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డిని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల ఇంచార్జ్ కాపా రమణారెడ్డి, మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, తమ్మినేని సుబ్బారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొట్టిపల్లెలో ఓటు హక్కుపై అవగాహన

కొమరోలు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దద్దవాడ గ్రామ పంచాయతీ పొట్టి పల్లెలో ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అలాగే గ్రామ ప్రజలు ఎన్నికల వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా, ప్రలోభాలకు తలొగ్గకుండా ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై అందరూ ఓటు హక్కును వినియోగించుకుని, మెరుగైన ప్రభుత్వాన్ని ఎన్నుకునే దిశగా ఓటును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అలాగే



ప్రమాదాలను నివారించే దిశలో భాగంగా అక్కపల్లె గ్రామ సమీపంలోని మలుపు వద్ద మైదుకూరు తాటిచెర్ల రోడ్డుపై రేడియం స్టిక్కర్లతో ఏర్పాటు చేసిన, వేగాన్ని నియంత్రించడానికి బోర్డులను స్థానిక సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరికలు

పంగులూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండలంలోని కళ్ళం వారి పాలెం కు చెందిన మాజీ మండల వైసిపి కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. జొన్న తాళి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల వైసిపి మాజీ కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కల్లంవారిపాలెం గ్రామానికి చెందిన భవనం రామిరెడ్డి,భవనం రోహిత్ రెడ్డి, భవనం చిన్న అంజిరెడ్డి, అలవల అంజిరెడ్డి,పాలపర్తి సాంబయ్య, గుడిపాటి పెద్దాదిరెడ్డి,గుడిపాటి శివనాగిరెడ్డి,ఓలేరు ఇసాకు మన్నం కోటయ్య 10 కుటుంబాలు వైసిపిని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో



తెలుగుదేశంపార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

### తూర్పు వీధిలో అన్నా కృష్ణ చైతన్య ఎన్నికల ప్రచారం

మార్కాపురం, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో తూర్పు వీధిలో ప్రచార కార్యక్రమంలో అన్నా కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమంలో అన్నా కృష్ణ చైతన్యను ఘనంగా సన్మానించి



స్వాగతం పలికారు. గడప గడప తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్న కృష్ణ చైతన్య కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ డాక్టర్ కనకదుర్గ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, తూర్పు వీధి ప్రజలు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి కంచుకోటగా... విక్కిరాలపేట

### ఇంటూరి సమక్షంలో పెద్దఎత్తున చేరికలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మండలం విక్కిరాలపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ, క్లీన్ స్వీప్ దిశగా దూసుకుపోతోంది.



ఆదివారం కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో



చేరారు. పంచాయతీ వైస్ సర్పంచ్ ఎండ్లూరి మధు, ఎండ్లూరి సురేంద్ర, ఎండ్లూరి బాలకృష్ణ, ఇంకా భారీగా సంఖ్యలో టిడిపిలో చేరారు. ఎస్టీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు వారు కూడా పసుపు కండువాలు కప్పుకున్నారు. గ్రామ పార్టీ నాయకుడు గంగవరపు రవి ఆధ్వర్యంలో వీరంతా నాగేశ్వరరావు గారి సమక్షంలో పార్టీలో చేరారు.మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మన్నం శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ గంగవరపు బ్రహ్మయ్య, మన్నం శ్రీను, కొత్తపల్లి సుధాకర్, గంగవరపు నారాయణ, కొత్తపల్లి బ్రహ్మయ్య, యక్కటిల్లి కోటేశ్వరరావు, సురేష్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు మన్నం శైలజ, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకటసుబ్బారావు, అల్లం వెంకటేశ్వర్లు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపులే లక్ష్యంగా కృషి చేస్తాం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి గెలుపే లక్ష్యంగా అందరం కలిసి కృషి చేస్తామని మద్దులూరి మాల కొండయ్య పేర్కొన్నాడు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఎంఎం కొండయ్య నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజలను ఆకర్షిస్తున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఉమ్మడి కూటమి గుర్తులపై ఓటు వేసి, ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను,



ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టిడిపి అభ్యర్థులను గెలిపించాలి

### గొర్రెపాటి అర్జున్ నివాసంలో కార్యకర్తలతో మాగుంట శ్రీనివాసరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో హౌసింగ్ బోర్డు కాలనీలో గొర్రెపాటి అర్జున్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. అందరిని ఆప్యాయంగా పలకరించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అండగా నిలవాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి, కోలా ప్రభాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# దర్శి అభివృద్ధి టిడిపి హయాంతోనే





దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రజలను కళ్ళబొల్లి మాటలతో, అసత్య ప్రచారాలతో వైకాపా నాయకులు మోసం చేయాలని చూస్తున్నారని వారిని నమ్మే స్థితిలో ప్రజలు లేరని, వైసిపి నాయకులకు దర్శిని అభివృద్ధి చేయాలనే చిత్త శుద్దె ఉంటే చీమకుర్తికి బదులు దర్శిలో ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు ఏర్పాటు చేయవచ్చుగా అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలంలోని జముకులదిన్నె, లక్ష్మీనారాయణపురం, కొత్తపల్లి, కొర్లమడుగు, కృష్టాపురం, త్రిపుర సుందరి పురం గ్రామాలలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ను వైకాపా నాయకులు వ్యాపార, స్వార్ధ ప్రయోజనాలు కోసం వాడుకోవటం తప్ప చేసిన అభివృద్ధి లేదన్నారు. వైకాపా హయాంలో యువత కు మత్తు పదార్థాలు, గంజాయి అలవాటు చేసి వారి

### గొట్టిపాటి లక్ష్మికి బ్రహ్మారధం పట్టిన ప్రజలు

జీవితంలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. గంజాయి సంస్కృతి దర్శి కి తీసుకు వచ్చిన ఘనత వైకాపా నాయకుదే నని అన్నారు. దర్శిలో వైకాపా నాయకులు చెప్పుకోవటానికి చేసిన అభివృద్ధి లేదని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి అభివృద్ధి నా మేనిఫెస్టో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి పని చేస్తాను. కూటమిని గెలిపించండి నన్ను ఆదరించండి, ఆశీర్వదించండి మీ బిడ్డగా మీ ఆడబిడ్డగా నీ సోదరిగా మీ ఇంటి బిడ్డగా వచ్చానంటూ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదివారం ఉదయం దర్శి రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో సాగునీరు తాగు నీటికి ఇబ్బంది లేకుండా రాబోయే మన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ సహకారంతో ఏర్పడే కూటమి ప్రభుత్వంలో నేను మీ ఎమ్మెల్యేగా దర్శి అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను నన్ను గెలిపించండి ఆదరించండి అభిమానించండి ఆశీర్వదించండి సైకిల్ గుర్తుపై ఓటేయండి నాతోపాటు పెద్దలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి కూడా గెలిపించాలని విన్నవించుకుంటున్నాను

**లక్ష్మమ్మకు అడుగడుగునా జననీరాజనాలు...**

తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి రూరల్ మండలంలో ఎన్నికలప్రచారంలో పాల్గొనగా మహిళలు యువకులు ప్రజానీకం గ్రామ గ్రామాన నీరాజ నాలు పలికారు.మండలంలోని జముకులదిన్నే, లక్ష్మీపురం, కొత్తపల్లి కొర్లమడుగు, కృష్ణాపురం టీఎస్ పురం గ్రామాలలో డాక్టర్‌గొట్టిపాటిలక్ష్మీకి అపూర్వ స్వాగతం లభించింది పూలజల్లులతో బాణాసంచాలు పేలుస్తూ అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు హారతులు పడుతూ దిష్టి తీసి లక్ష్మమ్మను తమ బిడ్డగా ఇంటి బిడ్డగా ఆడబిడ్డగా ఆశీర్వదించారు. వేలాదిమంది డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో ఎన్నికల ప్రచారంలో పాల్గొని బ్రహ్మరథం పెట్టారు.

# జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తే ఆస్తులు గోవిందా





### అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### జొన్నతాళి చిమ్మిరి బండ, రాజుగారిపాలెం, డేగరమూడి, వలపర్లలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత ప్రచారం

మార్టూరు, మేజర్‌న్యూస్: జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తే ఆస్తులు పని అంతే సంగతని,ప్రజలకు సంక్షేమం అభివృద్ధిని అందించాల్సిన ప్రభుత్వం, నకిలీ మద్యాన్ని అంటగట్టి ప్రభుత్వాన్ని మద్యం వ్యాపారంలోకి దింపిన సీఎం జగన్ అని ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం ఎన్నికల శంఖారావంలో భాగంగా జొన్న తాళి చిమ్మిరి బండ, రాజుగారి పాలెం, డేగరమూడి, వలపర్లలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలతో జగన్‌కు అధికారాన్ని కట్టబెడితే వారి ఆశలకు గండి కొట్టారన్నారు. ప్రజల నమ్మకంతో తన అక్రమ సంపాదన కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ప్రజల ఆశలు ఆకాంక్షలతో ఆడుకున్న వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కోటి ఆశలతో ఉన్న ప్రజలకు రాజధాని లేకుండా చేశారన్నారు. మద్యం, ఇసుక మట్టి మద్యం అమ్మకానికే సీఎం జగన్ తన అధికారాన్ని వాడారన్నారు. ఇలాంటి సీఎం దేశంలో ఎక్కడా లేడని... రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. అధికారం కోసం ప్రజల మధ్య తిరిగి అధికారం వచ్చిన తర్వాత ప్రజలంటే లెక్కలేనితనంగా వ్యవహరిస్తూ పట్టాలు కట్టుకొని తిరిగారన్నారు. ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న ముఖ్యమంత్రిని గద్దె దింపిఇంటికి సాగనంపాలన్నారు.

**పల్లెల్లో ఎమ్మెల్యే ఏలూరికి....**

మార్టూరు మండలంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. దిష్టి తీస్తూ... హారతులిస్తూ... దీవెనలు అందిస్తూ.. సాంబన్న వెంట కదం తొక్కారు. మహిళలు చిన్నారులు విజయ కేతనం చూపుతూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. సాంబన్న రాకతో ఆయా పురవీధులు పసుపు మాయమయ్యాయి. జయహో సాంబన్న అనే నినాదంతో గ్రామాల్లో మారుమొగింది. మహిళలు పెద్ద ఎత్తున ఏలూరి వెంట అడుగులో అడుగు వేస్తూ కలియతిరిగారు. సాంబన్న గెలుపు తధ్యమంటూ...సాంబన్నతోనే అభివృద్ధి అంటూ... నినాదాలు చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలంటూ.. మహిళలు విస్తృత ప్రచారం నిర్వహించారు. తమ అభిమాన నాయకుడు కి పూల వర్షం కురిపిస్తూ వీరతిలకం దిద్దుతూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రచారానికి పెద్దఎత్తున కదిలిరావడంతో రహదారులన్ని కిక్కిరిశాయి.



# 150 కుటుంబాలు టిడిపిలో చేరిక

### జగన్ మీద నమ్మకం లేకనే టిడిపిలోకి చేరికలు

### రోజు రోజు కుటిడిపిలో పెరుగుతున్న జోష్

### మండలంలో వైకాపా కోలుకోలేని దెబ్బ

ముండ్లమూరు మేజర్ న్యూస్. దర్శి నియోజకవర్గం లో టిడిపి లో చేరికలు రోజు రోజు కు పెరుగుతున్నాయి. మండలం లోని శంకరాపురం గ్రామం లో మాజీ ఎమెల్యే బూచేపల్లి అనుచరుడు మేదరమెట్ల కోదండ రామయ్య వైకాపా ను వీడి టిడిపి లోచేరారు. దర్శి ఎన్. డి. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టరు లలిత్ సాగర్ ఆధ్వర్యంలో టిడిపి లో చేరారు. కోదండ రామయ్య ఆధ్వర్యంలో 150 కుటుంబాలు టిడిపి లో చేరాయి. దీనితో వైకాపా కోలుకోలేని దెబ్బ మండలం జరిగిందని పలువురు అంటున్నారు. జగన్ పై నమ్మకం లేకే టిడిపి లో చేరుతున్నట్లు తెలిపారు.





## 29, 30 తేదీల్లో మాగుంట ఎన్నికల ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈనెల 29, 30వ తేదీల్లో ఎన్నికల ప్రచార షెడ్యూల్‌ను మాగుంట కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 29వ తేదీ ఉదయం నగరంలోని రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలంలో గిద్దలూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు బేస్తవారిపేట మండలంలో ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 7గంటలకు కంభం మండలంలో ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 30వ తేదీన ఉదయం 10 గంటలకు గిద్దలూరులో ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు కొండేపి నియోజకవర్గం మర్రిపూడి మండలంలో కొండేపి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి డా. డోల బాలవీరాంజనేయస్వామి, దామచర్ల సత్యలతో కలిసి పార్టీలో చేరికల కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు కొండేపి నియోజకవర్గం మర్రిపూడి మండలంలో కొండేపి అసెంబ్లీ అభ్యర్థి డా. డోల బాలవీరాంజనేయస్వామి, దామచర్ల సత్యలతో కలిసి నందమూరి బాలకృష్ణ బహిరంగ సభఖులో పాల్గొంటారు. రాత్రి 9 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# టిడిపికి క్యూకట్టారు..ఇంటూరికి మద్దతు పలుకుతున్నారు





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు తెలుగుదేశంపార్టీకి నూతన జోష్ వస్తుంది..నియోజకవర్గంలోని పలు వర్గాల ప్రజలు, గ్రామాల నాయకులు టిడిపిలోకి క్యూ కడుతూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు పలుకుతున్నారు. ఈ క్రమంలో టిడిపిలోకి చేరికల పర్వం నిరంతరం కొనసాగుతుంది. అన్ని గ్రామాలనుంచి, అన్ని వర్గాల ప్రజలు.. జగన్ పాలన పై తీవ్ర అసంతృప్తితో, టిడిపిపై నమ్మకంతో.. అదే సందర్భంలో ఇంటూరి నాగేశ్వరావు ఇస్తున్న భరోసాతో పసుపు జెండా నీడకు కదులుతున్నారు. ఆదివారం కందుకూరులోని పార్టీ కార్యాలయంలో, పలు గ్రామాల వైసీపీ నేతలు, కార్యకర్తలు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కండువాలు కప్పుకున్నారు.

**పందలపాడు నుంచి...**

కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నేత కంజుల వెంకటరామిరెడ్డితోపాటు ఆయన ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం గూటికి చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూనం సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు గుల్లా శ్రీనివాసులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకట రమణయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రావెళ్ల వెంకటేశ్వర్లు, రావుల రవి, బైరపనేని రమణయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దేవా తదితరులు పాల్గొన్నారు.

**పల్లెపాలెం నుంచి...**

ఉలవపాడు మండలం పెద్దపట్టపుపాలెం పంచాయతీ పల్లెపాలెం గ్రామానికి చెందిన వెయ్యాల అశోక్, గ్రామకాపు వెయ్యాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అప్పాడి వెంకటేశ్వర్లు, పొన్నాడి వెంకటేశ్వర్లు, పొన్నాడి బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, చింతా చిన్న వెంకటేశ్వర్లు, అయిల శేషయ్య, వెంకటేశ్వర్లు, ఇంకా పలు కుటుంబాల వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారు.

**చాకిచెర్ల నుంచి...**

ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీ నేత సుదర్శి సాంబయ్య ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పార్టీలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, ఎందోటి శ్రీను, సుదర్శి శ్రీను, మిరియం భాస్కర్, నాయకులు తాటితోటి రవి, కేశవులు, మట్టెపు రామకృష్ణయ్య, సుదర్శి కళ్యాణ్, సుబ్బారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాళ్లపాడు నుంచి....**

లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయతీలోని రాళ్లపాడు గ్రామానికి చెందిన 10 ఎస్సీ కుటుంబాల వారు నాగేశ్వరావు గారి సమక్షంలో పార్టీలో చేరారు. గ్రామ నాయకుడు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి మునసలయ్య, బోడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నా... నీ హామీలు ఏమయ్యాయి ?

**- కందుకూరుకు 80కోట్లు ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడం మోసంకదా?**

**- ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య**

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ప్రజలను మళ్లీ మోసం చేయడానికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కందుకూరుకు వస్తున్నారని ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య విమర్శించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కందుకూరు పట్టణంలోని 15 వ వార్డు ఖాజీపాలెంలో ఆదివారం ఉదయం ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. సౌజన్య మాట్లాడుతూ 20 నెల క్రితం రామాయపట్నం పోర్టు శంకుస్థాపనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చినప్పుడు కందుకూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించారని అన్నారు. కందుకూరు పట్టణానికి బైపాస్ రోడ్డు, రాళ్లపాడు ఎడమకాలువ, మున్సిపాలిటీలో మౌలిక వసతుల కోసం దాదాపు



80 కోట్ల రూపాయల విలువైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఉత్తుత్తి హామీలతో ప్రజలను మోసం చేయడమే జగన్ నైజం అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇవన్నీ ఆలోచించి రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని సౌజన్య సూచించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా,వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, స్థానిక నాయకులు షేక్ జమీల్ అహ్మద్, షకీల్, అబ్దుల్ రహిమాన్, సుబహాని, రబ్బాని, అమిరుల్లా, గయాజ్, బాసీద్, బషీర్, హాజీ, రజాక్, జిలాని, రసూల్, గౌస్ బాషా, ఫయాజ్, వలి, రియాజ్, మహబూబ్ బాష, రియాజ్, రూబి, వడ్లమూడి చెంచునారాయణ, తొట్టెంపూడి రమణయ్య, మల్లవరపు వేణు, సంగా పాండురంగారావు, పట్టణ మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్‌ను కల్సిన హనుమంతరావు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును 29వ వార్డు టిడిపి నాయకుడు అన్నం హనుమంతరావు కలుసుకున్నాడు. స్థానిక వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం అన్నం హనుమంతరావు కరణం వెంకటేష్ బాబును మర్యాద పూర్వకంగా కలుసుకుని, కరచాలనం చేశారు.



ఈ సందర్భంగా అన్నం హనుమంతరావు మాట్లాడుతూ కరణం వెంకటేష్‌బాబు గెలుపులో మేము కూడా భాగస్వాములం అవుతామని ధీమా వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో జాన్ బాష, జొన్నదుల శ్రీనివాసరావు, దొక్కు అశోక్‌కుమార్, కాటి వివేక్, షేక్ మౌలాలి బుడ తదితర నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు పాల్గొన్నారు.

### ఆర్ఎంపిలు విజయానికి సహకరించాలి

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని ఆర్ఎంపీలందరూ ఉమ్మడి కూటమి విజయానికి సహకరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య కోరారు. నియోజక వర్గ పరిధిలోని ఆర్ఎంపీలందరూ ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధులుగా ఎంఎం కొండయ్య యువనేత యం గౌరీ అమర్నాధ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య




మాట్లాడుతూ ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలతో పాటు ఆర్ఎంపీలకు కూడా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఉత్పత్తులను ప్రోత్సహిస్తుంది

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తే చేనేత ఉత్పత్తులకు కూడా ప్రోత్సాహం లభిస్తుందని టిడిపి సీనియర్ నాయకుడు సిద్ది బుచ్చేశ్వరరావు అన్నారు. స్థానిక దేవాంగపురి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి కూటమి ఆధ్వర్యం లో టాటా గ్రూప్ సౌజన్యంతో చేనేత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరిలో చేనేత సంబంధిత ఉత్పత్తు లకు స్టాల్స్ నిర్వహించి మాస్టర్



వీవర్స్‌ను ప్రభావితం చేసే పలు రకాల డిజైన్స్ సృష్టించి తద్వారా మార్కెట్ వచ్చేటట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా చీరాలలో కూడా టాటా వంటి పెద్ద కంపెనీలు మన చేనేత పరిశ్రమతో కలిసి పనిచేయగలిగితే ఆధునిక టెక్నాలజీ ద్వారా సరికొత్త డిజైన్లతో దేశ విదేశాలలో మార్కెటింగ్ చేసే సత్తా మన చేనేత పరిశ్రమకు వస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. చేనేత పరిశ్రమకు కూడా మంచి రోజులు రావాలంటే ఎమ్మెల్యేగా ఎంఎం కొండయ్యను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబునాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పృధ్వి లలిత కుమార్, సజ్జా రేణుక, పృధ్వి వెంకటేశ్వర్లు, సజ్జా సూర్య బాలనందం, ఉప్పుగంటి సాంబశివరావు, గొడుగుల రాంబాబు, దున్న చిన్నారావు, నాసిక శివాజి, పింజల శైలజ, బండారు ఝాన్సీలక్ష్మి తదితరులున్నారు.

## రోటరీ క్లబ్ సభ్యుల సేవలు మరవలేనివి

చీరాల, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ సభ్యులు సమాజంలో చేస్తున్న సేవలు మరువలేని వని మున్సిపల్ డీఈ పి యేసయ్య కొనియాడారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుర్రం బధిరీనాథ్ పెండ్లి రోజు సందర్భంగా మున్సిపల్ సెక్యూరిటీ గార్డులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అదే విధంగా డాక్టర్ ఇస్తర్ల బాబురావు-సుభాషిణి కుమార్తె అయిన స్మృతి పుట్టిన రోజు



సందర్భంగా రైల్వే స్టేషన్‌లో సుమారు 1000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించామని పోలుదాసు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ళ గురుప్రసాద్, చెంగల రాయుడు, గుర్రం రాఘవరావు, సుబ్బారావు, నారాయణమూర్తి, మామిడాల శ్రీనివాస రావు, చీరాల కృష్ణమూర్తి, పూర్ణచంద్రరావు, రవి, బధిరీనాథ్, జీవై ప్రసాద్ తదితర వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ మేనిఫెస్టోపై ప్రజలు హర్షం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. స్థానిక రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ




సందర్భంగా కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల ఆధరణ పొందాయన్నారు. ఈ సారి ఎన్నికల్లో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చీరాల, మేజర్ న్యూస్: శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్టు వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని ట్రస్టు మేనేజర్ నారాయణం సురేష్ అన్నారు. మండలంలోని వాడరేవు రామానందం ట్రస్టు ఆవరణలో ఆదివారం ఉచిత షుగర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణం సురేష్ మాట్లాడుతూ 977 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు కూడా అందజేశామన్నారు. అనంతరం వైద్య పరీక్షల కోసం వచ్చిన వారందరికీ అల్పాహారం, చల్లని తాగునీరు తదితర సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలారాజేశ్వరి, డాక్టర్ లలిత ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, కె కృష్ణారావు, కామేశ్వరరావు, ఎంజి శంకర్‌రావు, బసవరావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్



వలి, దుర్గ గుడి శ్రీను, గోపాల్, సాయి, ఫణికిషోర్, మహిళా కళాశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వారికి ఒక్క అవకాశం ఇవ్వండి

పొదిలి మేజర్ న్యూస్ : అభివృద్ధి చేసే నాయకులకు ఒక అవకాశం ఇవ్వాలని కందుల నారాయణరెడ్డి సోదరి లక్ష్మీ కోరారు. అదివారం పొదిలిలోని 14,15వార్డులలో జిల్లా కార్యదర్శి గుడిపూడి భాస్కర్



ఆధ్వర్యంలోఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరెడ్డి, యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దుస్ , మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఇమామ్ సాహెబ్ , మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిడిపి జిల్లా మైనార్టీ నాయకులు రసూల్, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధురి, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకట్ రెడ్డి, మాజి వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, ఉప సర్పంచ్ జిలాని భాష, ఎస్సీ సెల్ నాయకులు ఠాగూర్,, మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి,షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహర్ ఉన్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో చలి వేంద్రం ఏర్పాటు

పొదిలి మేజర్ న్యూస్ : వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మానవత సంస్థ ద్వారా దాతల సహకారంతో పొదిలి పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. మానవత సేవా సంస్థ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎండల తీవ్రత తగ్గేంత వరకు చలివేంద్రాన్ని కొనసాగించనున్నట్లు చెప్పారు. మానవతా సేవా సంస్థకు పొదిలి పట్టణంలోని దాతలు.. మానవతావాదులు సహాయ సహకారాలు అందించబట్టే వివిధ రకాల సేవలు కొనసాగేందుకు అవకాశం కలుగుతుందన్నారు.. రేపటి నుంచి




పొదిలి చిన్న బస్టాండ్ లో ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు... ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ డైరెక్టర్లు.... కళ్ళం వెంకట సుబ్బారెడ్డి , ముప్వల పార్థసారథి, కాటూరి వెంకటనారాయణ బాబు, కే ఎల్లమందరెడ్డి ,యక్కాలి శేషగిరిరావు, నాగేశ్వరరావు , జిసి సుబ్బారావు, శ్రావణి వెంకటేశ్వర్లు, తానికొండ వెంకట్రావు , గూడూరి వినోద్ కుమార్, సోమిశెట్టి చిరంజీవి ,బీవీ రెడ్డి, ధర్ణశి రామారావు,రసూల్,, బండి అశోక్ , మొగల్ కరీముల్లా బేగ్ , గంజి సుబ్బారావు, మేడ నరసింహారావు, సుమంతు,యెర్రంరెడ్డి వేంకటేశ్వర రెడ్డి,వారికుంట్ల వినోద్ రాజ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయవాదులఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పొదిలి న్యాయవాదులు

పొదిలి మేజర్ న్యూస్ : యన్.డి.ఏ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఒంగోలు ఆస్థాన్ కన్వెన్షన్ లో ఆదివారం జిల్లా న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాషజిల్లా పార్లమెంటు అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్, పొదిలి న్యాయవాదులు



గుద్దేటి సుబ్బారావు, మాతంగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం ముందుకు

సంతమాగులూరు మేజర్ న్యూస్ స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ ఆదివారం సాయంత్రం మండలంలోని పాతమాగులూరు గ్రామంలో ఉమ్మడి అభ్యర్థి తన తండ్రి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి జరగాలంటే సూపర్ సిక్స్ పథకాలు సమాజానికి అవసరమని యువతకు జాబు రావాలంటే బాబు



రావాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మాజీ ఎంపీపీ సన్నె బోయిన ఏడుకొండలు పాత మాగులూరు సర్పంచ్ విజయబాబు పెద్ద ఎత్తున మహిళలు స్థానిక టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే ముస్లింలకు బంగారు భవిష్యత్తు: ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి మేజర్ న్యూస్: కూటమి అధికారంలోకి వస్తే ముస్లింలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 14 వ వార్డులో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి ముడిపడి ఉందని, బడుగు బలహీన వర్గాలకు మేలు తెదేపా మేనిఫెస్టో తోనే సాధ్యమన్నారు. గత ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసాడని అన్నారు. జగన్ రెడ్డి తన మేనిఫెస్టోను బైబిల్, కురాన్, భగవద్గీత తో సమానం అంటూ ఆ పవిత్ర గ్రంథాలను కూడా అవమానిస్తున్నాడని అన్నారు. జగన్ ఇచ్చిన హామీలలో 85శాతం పైగా అమలు చేయలేదని అన్నారు. చంద్రబాబు హయాంలో ఇమామ్, మౌజన్ లకు ప్రవేశపెట్టిన 10,000 5,000 జీతాలు కూడా జగన్ రెడ్డి ఇవ్వలేకపోయాడని అన్నారు. కొందరికి సంవత్సరం నుండి మరికొందరికి ఆరు నెలల నుంచి పారితోషకం కూడా రావడం లేదన్నారు. జగన్ ముస్లింల ద్రోహి అనటానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. ఈ విషయాన్ని ముస్లిం సోదరులు గుర్తించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఓటమి తప్పదని గ్రహించిన జగన్ రకరకాల కుట్రలకు, కుతంత్రాలకు తెరలేపేడని, ముస్లిం



ఓటర్లను భయపెడుతూ మభ్యపెడుతున్నారని అన్నారు. ముస్లింలపై అనేక దాడులు, దౌర్జన్యాలు, మానభంగాలు, ఆస్తి నష్టాలు చేసిన వైసీపీకి ముస్లింల ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే చర్చిలపై మసీదులపై దాడులు జరుగుతాయని ఫేక్ వీడియోలతో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని చంద్రబాబు అధికారంలోకి వస్తే రాజధాని నిర్మాణం తో పాటు గతంలో ముస్లింలకు అమలు చేసిన ప్రతి పథకాన్ని తిరిగి అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వం టిడిపి నే :గొట్టిపాటి లక్ష్మి

దర్శి మేజర్ న్యూస్. పేదల ప్రభుత్వం టిడిపినేనని, అన్న నందమూరి తారక రామ రావు పేదలు అభివృద్ధి కి పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు ను ఎర్పాటు చేసారని అన్నారు. మండలం లోని రాజంపల్లి లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పేదల ప్రభుత్వం మన చంద్రన్న ప్రభుత్వం పేదల కష్టాలు తీరాలంటే కూటమి ప్రభుత్వం రావాలి





తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలం రాజంపల్లిలో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే ప్రభుత్వం మన చంద్రబాబు ప్రభుత్వం, అందుకే చంద్రబాబు తిరిగి రావాలి మన కష్టాలు పోవాలి మళ్లీ మోసపోవద్దు ఒక్కసారి అని చెప్పి మనల్ని 20 ఏళ్ళు వెనక్కి పంపాడు జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశాడు ఒక చేత్తో ఇస్తూ నాలుగు చేతులతో లాక్కున్నాడు మౌలిక సదుపాయాలు కల్పించలేదు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని పేదలకు కనీస వస్తువులు లేక అల్లాడిపోతున్నారు అందుకే చెబుతున్నా పేద వర్గాల పండగ ఉండే మన ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సహకారంతో చంద్రబాబు ఆధ్వర్యంలో మన కూటమి ప్రభుత్వం గెలవడం ఖాయం మీ కష్టాలు తీరుస్తా మీ బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ ఇంటి బిడ్డగా గొట్టిపాటి ఆడపిల్లగా మీ సోదరిగా ఆదరించండి ఆశీర్వదించండి గెలిపించండి సైకిల్ గుర్తుపై ఓటేయండి మీ కష్టాలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను మీకు భరోసానిస్తున్న నన్ను నమ్మండి ఆదరించండి నేను ఇక్కడే ఉంటాను మీ సేవకురాలుగా పని చేస్తాను మీ ఆదరణకు నేను ఎంతో ఆనందిస్తున్నాను రాజంపల్లి గ్రామంలో ప్రతి సమస్యకు నేను బాధ్యత తీసుకొని తీరుస్తాను మీ ఆదరణ నేను ఎన్నటికీ మర్చిపోలేను నన్ను ఒక బిడ్డగా మీరంతా ఆదరించారు అభిమానించారు మీ రుణం తీర్చుకుంటాను. గ్రామంలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు పూల జల్లులతో బాణసంచాలు కాలుస్తూ మేళతాళాలతో మహిళలు పెద్ద ఎత్తున అపూర్వ స్వాగతం పలికారు మా లక్ష్మక్క వచ్చే అంటూ మాకు వెలుగు తెచ్చావంటూ ఆశీర్వదించి హారతులు పట్టారు, దిష్టి తీసి దిష్టి చుక్కలు పెట్టి గ్రామంలో బ్రహ్మ రథం పట్టారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్, మాజీ ఇంచార్జ్ పమిడి రమేష్,జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ పాల్గొని మాట్లాడారు.

## మంద కృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహ రెడ్డిని బలపరచడానికి వచ్చే 2న జరిగే మంద కృష్ణ మాదిగ పర్యటనను కనిగిరి నియోజకవర్గంలోని మాదిగ ప్రజలందరూ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షలు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉగ్ర నరసింహ



రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం స్టార్ క్యాంపెయినర్‌గా మంద కృష్ణ మాదిగ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలో భాగంగా కనిగిరి వస్తున్నట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో 40 వేల పై చిలుకు మాదిగల ఓట్లు రానున్న ఎన్నికల్లో అత్యంత కీలక కానున్నట్లు తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో మాదిగ ప్రజలు మీరు వేసే ఓటు మీ బిడ్డలకు వందేళ్ళ బంగారు భవిష్యత్తును నిర్ణయించే ఓటు. అలాంటి విలువైన ఓటును ఆలోచించి మన బిడ్డల భవిష్యత్తు కోసం ఉగ్ర నరసింహారెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ తరపున పిలుపునిచ్చారు.

చంద్రబాబు గెలుపు-మాదిగల గెలుపు...........

కనిగిరి నియోజకవర్గంలో మాదిగ జాతి ప్రయోజనాలను ఎవరైతే నిజాయితీగా కాపాడుతారో అలాంటి వారికి అండగా ఉండాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పేర్కొన్నారు.డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికే మాదిగల ఓట్లు.........

కనిగిరి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఉన్న డా.ఉగ్ర నరసింహారెడ్డికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని నాగరాజు తెలిపారు.ఉగ్ర నరసింహ రెడ్డి ని గెలిపించి చంద్రబాబు నాయుడుకి శాసన సభ్యునిగా కానుక పంపించాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వర్గీకరణ అనేది నాన్నగారి కోరిక అని అధికారంలోకి రాగానే వర్గీకరణ సమస్యకు అనుకూలంగా తీర్మానం చేస్తామని జగన్మోహన్ రెడ్డి మాటిచ్చారని. ఈ సార్వత్రిక ఎన్నికల్లో జగన్ పార్టీని మాదిగ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రావినూతల కోటయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు. వెలిగండ్ల మండల అధ్యక్షులు జేపీ రాజు మాదిగ, జుటికే దానియేలు మాదిగ, జుటికే రామయ్య మాదిగ, కుమ్మరికుంట రాజు మాదిగ, పి.సి.పల్లి మండలం అధ్యక్షులు నందిపాటి సుధీర్ మాదిగ, గంగవరపు రోజేష్ మాదిగ, సి.ఎస్.పురం మండల అధ్యక్షులు బలబద్ర శ్రీను మాదిగ, బలభద్ర రాంబాబు మాదిగ, పామూరు మండల అధ్యక్షులు రాచూరి ప్రకాశం మాదిగా, హెచ్ఎం పాడు మండలం అధ్యక్షులు కొదమల తిమోతి మాదిగ పాల్గొన్నారు.